# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 213, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 16 - అక్టోబర్ - 2024


## కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం కేసు...
## 18న ఆ నలుగురి వాంగ్మూలం నమోదు

కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా

పిటిషన్‌పై విచారణ జరిపిన నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు

బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి, తుల ఉమ వాంగ్మూలాలను నమోదు చేయనున్న కోర్టు



వివరాలు 2లో..

## ఈ ఏడాది ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి
## నోబెల్ బహుమతి-ఎందుకంటే..

- డారన్ ఏస్‌మొగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్‌సన్‌ను వరించిన నోబెల్
- సంస్థల ఏర్పాటు, దేశాల మధ్య సంపదలో అసమానతలపై అధ్యయనం
- ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం నోబెల్ బహుమతి అందజేత



వివరాలు 2లో..

## మరో రెండు విమానాలు, ఒక రైలుకు బాంబు బెదిరింపులు



2

నిబంధనల ప్రకారం రెండు విమానాల్లోనూ తనిఖీలు

ముంబై-హౌరా మెయిల్‌ను పేల్చివేస్తామంటూ బెదిరింపు సందేశం

తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువు దొరకలేదని వెల్లడి

## పండుగ సమయంలో బస్సు ఛార్జీలు అధికంగా వసూలు చేయడం దుర్మార్గం



2

- బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లిన వారి నుంచి ముక్కుపిండి వసూలు చేశారన్న హరీశ్ రావు
- జేబీఎస్ నుంచి సిద్దిపేటకు రూ.200 వసూలు చేశారన్న హరీశ్ రావు
- హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు రూ.420 వసూలు చేశారని ఆగ్రహం

హైదరాబాద్ : దసరా పండుగపూట ఆర్టీసీ బస్సు ఛార్జీలను అధికంగా వసూలు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఇందుకు సంబంధించి హన్మకొండ - ఉప్పల్ క్రాస్ రోడ్స్, సిద్దిపేట - జూబ్లీ బస్ స్టాండ్‌కు ప్రయాణికులు ప్రయాణించిన బస్ టిక్కెట్లను ట్వీట్‌లో జత పరిచారు.

# మద్యం మాఫియా కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

అరాచకాలు అత్యాచారాలతోనే ప్రభుత్వం సాగుతోందని విమర్శ

చంద్రబాబు పాలన తిరోగమనం వైపు ప్రయాణిస్తోంది

పద్ధతి మార్చుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరిక

అమరావతి: : రాష్ట్రంలో మద్యం సిండికేట్లు మాఫియాలతో కూడిన పాలన కొనసాగుతుందని.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనంత ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజా కంటకంగా తయారైందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా అరాచక అత్యాచార విధానాలకు స్వస్తి పలికి సుపరిపాలన చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉద్యమించాల్సి వస్తుందని ఎక్స్ వేదికగా ఆయన చంద్రబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నల వర్షం కురిపించారు. చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్ ప్రశ్నల పరంపర ఇలా కొనసాగింది.... 1.లిక్కర్ మాఫియాకు, సిండికేట్లకు ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిపోయింది. ఈ మాఫియాకు సూత్రధారి, పాత్రధారి మీరు కాదా చంద్రబాబుగారూ? అత్యంత పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి, వాటిని ప్రయివేటుకు, మీవారికి అప్పగించాలన్న మీ నిర్ణయం అవినీతికోసం వేసిన స్కెచ్ కాదా? మీ మనుషులతో సిండికేట్ ఏర్పాటుచేసి షాపులను కొట్టేయడం



2లో

## తెలంగాణలో ఉండేలా... డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి
## క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలి



2

డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని క్యాట్‌ను ఆశ్రయించిన నలుగురు అధికారులు

తెలంగాణ నుంచి ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్

ఏపీలోనే కొనసాగేలా చూడాలని క్యాట్‌ను ఆశ్రయించిన సృజన

## మద్యం షాపుల కేటాయింపు చంద్రబాబు పారదర్శకత, నిస్పాక్షికతకు ఉదాహరణ



2

- ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరిస్తే సరిపోతుందా?
- మీ పాపాల చిట్టాలు బయటపడకుండా ఇలా చేస్తున్నారా?
- కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు

## ఏపీకి బిగ్ అలర్ట్, 4 రోజులు దంచుడే- చంద్రబాబు ఆదేశాలు..!!

- రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజుల పాటు భారీ వర్షాలు
- ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్ లు పంపి అలెర్ట్ చేయాలి
- నెల్లూరులో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం



**అమరావతి :** ఏపీలో మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తాజా అంచనాలు వెల్లడించింది. దీంతో, ప్రభుత్వం అప్రమత్తం అయింది. ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా అనేక జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వర్షాల పై సమీక్ష చేసారు. మంత్రులు, అధికారులను అప్రమత్తం చేసారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి ఆదేశాలు

భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించంటంతో అన్ని ముందస్తుచర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. అతి భారీ వర్షాలు ఉండే ప్రాంతంలో ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి అప్రమత్తం

## అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ సెంటర్

మెంటార్ స్టార్‌ప్స్ కోసం టాటా ఇన్నొవేషన్ హబ్

స్టార్టప్స్ ను మెంటార్ చేయనున్న ప్రముఖ బిజినెస్ గ్రూప్స్

రాష్ట్రంలోని ఐదు జోనల్ సెంటర్లతో హబ్ అనుసంధానం



వివరాలు 2లో..

**అమరావతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే... మరోవైపు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని

# చంద్రబాబు యాక్షన్ ప్లాన్ సిద్ధం



2లో

- సంపాదనలో జోరు మీదున్న ఎమ్మెల్యేల లిస్ట్ రెడీ!
- క్యాడర్ ఎక్కువగా ఇబ్బంది పడుతున్న ఓ పది నియోజకవర్గాలలో చంద్రబాబు యాక్షన్ ప్లాన్ సిద్ధం
- సొంత జిల్లాలోని ఓ ఎమ్మెల్యే పై సీఎం సీరియస్ ?

అమరావతి , : రాష్ట్రం లో పలు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలపై తీవ్ర అసంతృప్తితో పార్టి క్యాడర్ రగిలిపోతోంది. గాడి తప్పిన ఎమ్మెల్యేలకు ఇదివరకే సూచనలతో కూడిన హెచ్చరికలు చేసిన టిడిపి అధినేత, ముఖ్యమంత్రి ఇకపై సీరియస్ గా వ్యవహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదే సందర్భంలో చాలా నియోజకవర్గాలలో పార్టీ కేడర్ ను వదిలి వైసిపి వారికి ప్రాథమిక ఇస్తున్నారన్న ఫిర్యాదులు ఆయన దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఐదేళ్లపాటు ఎన్నో ఇబ్బందులు పడ్డ తమకు

## చంద్రబాబు నాకు స్ఫూర్తి..

**ఆయన అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసిన వాళ్లమవుతాం**

- చంద్రబాబు అనుభవం ఏపీకి బలమన్న పవన్ కల్యాణ్
- అధికారులు పారదర్శకంగా పని చేయాలని హెచ్చరిక
- చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి మంచి రోజులు వచ్చాయని వ్యాఖ్య
- పల్లెల్లో వెలుగులు నిండాలన్న డిప్యూటీ సీఎం



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అపారమైన అనుభవం ఆంధ్రప్రదేశ్ కు ఎంతో బలమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు అవసరమని...

మిగతా 2లో..

## ఆంధ్రప్రదేశ్‌కి వర్ష సూచన..
## తితిదే కీలక నిర్ణయాలు



వివరాలు 2లో..

రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశం

శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది.

# పండుగ సమయంలో బస్సు ఛార్జీలు అధికంగా వసూలు చేయడం దుర్మార్గం

మొదటి పేజి తరువాయి

ఇందుకు సంబంధించి హన్మకొండ - ఉప్పల్ క్రాస్ రోడ్స్, సిద్దిపేట - జూబ్లీ బస్ స్టాండ్‌కు ప్రయాణికులు ప్రయాణించిన బస్ టిక్కెట్లను ట్వీట్‌లో జత పరిచారు. పండుగ సమయంలో అధికంగా వసూలు చేశారన్నారు. ఆర్టీసి టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. టిక్కెట్ ధర రూ.140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ.200 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే, హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ.300 ఉంటే, పండుగ సమయంలో చార్జీని రూ.420కు పెంచారన్నారు. "పండుగ సమయంలో కనీసం బస్సుల సంఖ్య పెంచకుండా, టిక్కెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజాపాలన ముఖ్యమంత్రి గారు?" అంటూ ట్వీట్ చేశారు.

# మరో రెండు విమానాలు, ఒక రైలుకు బాంబు బెదిరింపులు

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ, :** ఎయిరిండియా విమానం తర్వాత ఇండిగోకు చెందిన మరో రెండు విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ముంబై నుంచి మస్కట్‌కు, జెడ్డాకు వెళ్లాల్సిన ఫ్లైట్లకు బాంబు బెదిరింపులు వచ్చాయని దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో ప్రతినిధి ఎక్స్ వేదికగా ప్రకటించారు. "ముంబై నుంచి మస్కట్‌కు వెళ్లాల్సిన ఇండిగో ఫ్లైట్ 6ఈ 1275కి బాంబు బెదిరింపు వచ్చింది. ప్రోటోకాల్ ప్రకారం విమానాన్ని దూరంగా ఉండే ఒక బే ప్రాంతానికి తీసుకెళ్లారు. నిర్వహణ విధానంలోని నిబంధనల ప్రకారం భద్రతా తనిఖీలు వెంటనే మొదలయ్యాయి" అని వివరించారు. మరో ముంబై నుంచి జెడ్డా వెళ్తున్న ఇండిగో ఫ్లైట్ 6ఈ 56కు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని వెల్లడించారు. కాగా సోమవారం ఉదయం ముంబై-న్యూయార్క్ వెళ్లాల్సిన విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానాన్ని ఢిల్లీకి మళ్లించిన విషయం తెలిసిందే. 239 మంది ప్రయాణీకులు ఉన్న ఈ విమానాన్ని ఢిల్లీ విమానాశ్రయంలో భద్రంగా ల్యాండింగ్ చేశారు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే రెండు ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు రావడం గమనార్హం.

రైలుకు బాంబు బెదిరింపు

విమానాల తరహాలోనే అంతకుముందు ముంబై-హౌరా మెయిల్‌ను పేల్చివేస్తామంటూ రైల్వే అధికారులకు బెదిరింపులు వచ్చాయి. టైమర్ బాంబుతో పేల్చివేస్తామని బెదిరించారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఈ బెదిరింపు సందేశం వచ్చింది. దీంతో 12809 ట్రైన్‌ను జల్గావ్ స్టేషన్‌లో ఆపివేశారు. భద్రతా తనిఖీలు చేపట్టారు. అయితే రైలులో ఎలాంటి అనుమానాస్పద వస్తువు లభ్యంకాలేదు. దీంతో రైలు గమ్యస్థానానికి బయలుదేరిందని సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు.

## తెలంగాణలో ఉండేలా... డీవోపీటీ ఉత్తర్వులు

# రద్దు చేయండి క్యాట్‌ను ఆశ్రయించిన అమ్రపాలి

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** తనను తెలంగాణలోనే కొనసాగించాలని, డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ ఆమ్రపాలి కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఆమ్రపాలితో పాటు మరో ముగ్గురు అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. ప్రస్తుతం తెలంగాణలో పని చేస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో పని చేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ వారు పిటిషన్ దాఖలు చేశారు. తమను తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని సృజన వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వారి పిటిషన్లపై కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ మంగళవారం విచారణ చేపట్టనుంది. ఏపీకి కేటాయించి తెలంగాణలో కొనసాగుతున్న వారిలో ఐఏఎస్ అధికారులు వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్ ఆమ్రపాలి, ప్రశాంతి, ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్త్, అభిషేక్ మహంతి ఉన్నారు. తెలంగాణకు కేటాయించి ఏపీలో కొనసాగుతున్న వారిలో ఐఏఎస్ అధికారులు సృజన, శివశంకర్, హరికిరణ్ ఉన్నారు.

## కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం కేసు...

# 18న ఆ నలుగురి వాంగ్మూలం నమోదు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువునష్టం దావా కేసులో ఈ నెల 18న నాంపల్లి కోర్టు సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది. కేటీఆర్ పిటిషన్‌పై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు విచారణ జరిపింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేస్తామని తెలిపింది. పిటిషనర్ కేటీఆర్‌తో పాటు సాక్షులుగా ఉన్న బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, తుల ఉమ వాంగ్మూలాలను నమోదు చేస్తామని వెల్లడించింది. అనంతరం తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. తన పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా కొండా సురేఖ మాట్లాడారంటూ నాంపల్లి కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను వారం రోజుల్లో క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా వేస్తానని అంతకుముందు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఇచ్చిన గడువు ముగియడంతో మంత్రిపై పరువు నష్టం దావా వేశారు.

## ఈ ఏడాది ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి

# నోబెల్ బహుమతి-ఎందుకంటే..

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ, :** ఈ ఏడాది ప్రతిష్టాత్మక ఆర్థికశాస్త్ర నోబెల్ బహుమతిని ముగ్గురికి సంయుక్తంగా ప్రకటించారు. టర్కీకి చెందిన డారన్ అసెమొగ్లు, అమెరికాకు చెందిన సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్సన్ ఈ ఏడాది ఆర్థికశాస్త్రంలో నోబెల్ పురస్కారానికి ఎంపికయ్యారు. సంస్థలు ఎలా ఏర్పడతాయి, అలాగే ఎలా శ్రేయస్సును ప్రభావితం చేస్తాయనే అంశంపై వీరు చేసిన పరిశోధనలకు ప్రతిఫలంగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. ఇందులో అసెమొగ్లు, జాన్సన్ ఇద్దరూ మస్సాచుసెట్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాబిన్ సన్ చికాకూ యూనివర్సిటీకి చెందిన వారు. అంతర్జాతీయంగా ఆర్థిక అసమానతలకు గల కారణాలపై వీరు పరిశోధనలు జరిపారు. అలాగే కొన్ని దేశాలు పురోగమిస్తుండగా.. మరికొన్ని అలాగే ఉండిపోవడంపైనా వీరు పరిశోధనలు చేశారు. వీటికి ప్రతిఫలంగా వీరికి నోబెల్ ఆర్థిక శాస్త్ర పురస్కారం లభించింది. యూరోపియన్లు ప్రపంచంలోని పెద్ద భూభాగాలను వలసరాజ్యాలుగా చేసుకున్నప్పుడు, అక్కడి సమాజాలలోని సంస్థలు మారాయని వీరి పరిశోధనలు తేల్చాయి. ఇది కొన్నిసార్లు నాటకీయంగా ఉంటుందని, కానీ ప్రతిచోటా ఒకే విధంగా జరగలేదని అవి తెలిపాయి. చట్టబద్ధమైన పాలన జరగనప్పుడు జనాభాను దోపిడీ చేసే సంస్థలు వృద్ధిని సృష్టించవని ఈ ముగ్గురికి నోబెల్ పురస్కార ప్రకటన సందర్భంగా రాయల్ స్వీడిష్ అకాడమీ తెలిపింది. కొన్ని చోట్ల స్థానిక జనాభాను దోపిడీ చేయడం, వలస వాదుల ప్రయోజనాల కోసం వనరులను వెలికితీయడం లక్ష్యంగా ఈ దోపిడీ సాగినట్లు వీరి పరిశోధనలు తేల్చాయి. మరికొన్నింటిలో యూరోపియన్ వలసదారుల దీర్ఘకాలిక ప్రయోజనం కోసం సమ్మిళిత రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను వారు ఏర్పరిచారని కూడా వీరు తమ అధ్యయనంలో వివరించారు.

# అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ సెంటర్

మొదటి పేజి తరువాయి

మరోవైపు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. పారిశ్రామిక అభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పై ఈరోజు ఆయన సంబంధిత శాఖల మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టాటా ఇన్నొవేషన్ హబ్ గురించి ప్రకటించారు. ఇన్నొవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎకోసిస్టమ్, మెంటార్ స్టార్టప్స్ గురించి ఈ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. ప్రతిదాన్ని ప్రముఖ బిజినెస్ గ్రూప్స్ మెంటార్ చేస్తాయని... డెవలప్ అవుతున్న సెక్టార్లలో టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్ కు కృషి చేస్తాయని చెప్పారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ సెంటర్లతో ఈ హబ్ అనుసంధానమై ఉంటుందని తెలిపారు.

# మద్యం మాఫియా కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

మొదటి పేజి తరువాయి



షాపులను కొట్టేయడం నిజం కాదంటారా? రానున్న ఐదేళ్లలో పెద్దమొత్తంలో ఎమ్మార్పీ కంటే అధిక రేట్లతో అమ్మి, మీరు అనుమతిచ్చిన డిస్టలరీలద్వారా అమ్మకాలు భారీ స్థాయిలో పెంచేసి వేలకోట్ల రూపాయల అక్రమ రాబడికి ద్వారాలు తెరిచిన మాట వాస్తవమే కదా? 2.చంద్రబాబుగారూ మీరు తెచ్చిన లిక్కర్ పాలసీ గొప్పదే అయితే రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు మీ కనుసన్నల్లో ఎందుకు బెదిరింపులకు దిగారు? నిష్పక్షపాతంగా వ్యవహరించిఉంటే అరాచకాలకు పాల్పడాల్సిన అవసరం ఏమొచ్చింది? "నీకింత నాకింత" అని కమీషన్ల వాటాలు వేసుకున్న మాట వాస్తవం కాదా? మీరు ఇవన్నీ చేసిన తర్వాత నిర్ణయించిన ధరకే మద్యాన్ని అమ్ముతారా? ఇది ఓ ఫార్స్ కాదా? లైసెన్స్ ఫీజులతోపాటు కిందనుంచి మీ దాకా కమీషన్ల కోసం, మీవారికి షాపులు ఇవ్వని పక్షంలో బదులుగా వాటాలు సమర్పించడంకోసం లిక్కర్ కొనుక్కున్నవారి జేబులు గుల్లచేయడానికి మీరంతా సిద్ధం అయినట్టేకదా? మీకింత వారికింత చొప్పున నచ్చిన రేట్లకు అమ్ముకోవడానికి సిండికేట్లకు ఓకే చెప్పినట్టే కదా? దీనివల్ల తమ కుటుంబాల్లో చదువులకోసం, ఇతర బాగోగులకోసం ఖర్చుకావాల్సిన ప్రజల ఆదాయాలను మీ జేబుల్లోకి వేసుకోవడానికి పన్నిన అవినీతి పథకం కాదంటారా చంద్రబాబుగారూ?. 3.కొత్తపాలసీ వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రానీయకుండా, మీరు గండికొట్టారు. ప్రజలను మభ్యపెట్టడానికి చీప్ లిక్కర్ రేట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించి, దీనికోసం క్వాలిటీని తగ్గిస్తూ, ఇంకోవైపు అమ్మకాలు విపరీతంగా పెంచేసి, తద్వారా డిస్టలరీల నుంచి లంచాల ఆదాయం పెంచుకునే కార్యక్రమం చేస్తున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న 20 డిస్టలరీల్లో 14 మీ హయాంలో వచ్చినవే. వైయస్సార్‌సీపీ హయాంలో ఒక్క డిస్టరీలకి కూడా అనుమతి ఇవ్వలేదు. ఇంకోవైపు ఎమ్మార్పీమీద నియంత్రణ తీసివేసి, మీ వారికి, మీ మాఫియాకు షాపులు అప్పగించి, అక్కడకూడా మీకు ఇంత నాకు ఇంత అని ఎమ్మార్పీపైన రేట్లు పెంచి వసూలు చేయడం ప్రజల నడ్డి విరగొట్టడం కాదా చంద్రబాబుగారూ? 4.ప్రభుత్వ దుకాణాల ద్వారా మద్యం అమ్మితే అమ్మకాలపై నియంత్రణ ఉంటుంది. అమ్మకం వేళలు కూడా నియంత్రణలో ఉంటాయి. దీనివల్ల మద్య నియంత్రణ అనే ప్రాథమిక బాధ్యత దిశగా ప్రభుత్వాలు కాస్తైనా పనిచేసినట్టు అవుతుంది. చంద్రబాబుగారూ ఇప్పుడు మీ విధానం ద్వారా మీ సొంత ఆదాయంకోసం ఆ లక్ష్యానికి తూట్లుపొడిచినట్టే కదా? ఒక ఫక్తు లిక్కర్ వ్యాపారిలా ఆలోచిస్తున్నారు కాని, రాష్ట్రానికి తండ్రి స్థానంలో ఉన్న ముఖ్యమంత్రిలా ఎందుకు ఆలోచన చేయడంలేదు? కారణం ఈ కొత్త పాలసీలో మీ సొంతలాభం ఉండబట్టే కదా?. 5.2014-19 మధ్య ఇదేమాదిరిగా రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారు. ప్రజల ఆరోగ్యాలను, కుటుంబాల పరిస్థితులను పణంగా పెట్టేలా లిక్కర్ పాలసీని తెచ్చి దాని మీద కాసులు ఏరుకున్నారు. అప్పట్లో మీ సిండికేట్లు బడిపక్కన, గుడిపక్కన బెల్టుషాపులు పెట్టిమరీ ప్రతి ఇంటికీ డోర్‌డెలివరీ స్థాయికి పరిస్థితులను తీసుకెళ్లాయి. కాగితాలమీద కనిపించే దుకాణాలే కాకుండా, వాటికి అదనంగా పర్మిట్ రూమ్స్, దీనికి తోడుగా 43వేల బెల్టుషాపులతో లిక్కర్ ఏరులై పారింది.. వైయస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే అలాంటి దారుణ పరిస్థితులను కూకటి వేళ్లతో పెకలించింది. మద్యం దళారులకు, అందులోని రాజకీయ వ్యాపారులకు చెక్ పెట్టింది. దుకాణాల సంఖ్యను 4,380 నుంచి 2,934కు తగ్గించి మద్యం అమ్మకాలను నియంత్రించింది. అమ్మకాలు కేవలం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జరిగేలా చేసింది. లాభాపేక్షలేనందున పర్మిట్‌రూమ్స్, బెల్టుషాపులు.. ఇవన్నీ రద్దు అయ్యాయి. ఈ పద్ధతిని ఇప్పుడు ఎత్తివేసి, దుకాణాల సంఖ్యను మళ్లీ పెంచి మొత్తం అన్నింటినీ మీ మనుషులకు అప్పగించారు. ఇక వీళ్లు ఏర్పాటు చేసే పర్మిట్‌రూమ్స్, బెల్టుషాపులకు లెక్కే లేదు. మళ్లీ రాష్ట్రాన్ని పూర్వపు దారుణ పరిస్థితులకు తీసుకెళ్తున్న మాట వాస్తవం కాదా చంద్రబాబుగారూ?. 6.లక్షల సంఖ్యలో ఉద్యోగాలంటూ అబద్ధాలుమీద, అబద్ధాలు చెప్పి రోజూ మీ మీడియాలో ఊదరగొట్టే మీరు, మీ స్వార్థం కారణంగా ప్రభుత్వ లిక్కర్ షాపుల్లో పనిచేస్తున్న 15వేలమంది ఒక్కసారిగా నిరుద్యోగులై రోడ్డునపడ్డారు. మరి, వీరి బాగోగుల సంగతేంటి చంద్రబాబుగారూ?

7.చంద్రబాబుగారూ మీ అక్రమార్జనకోసం, మీకు, మీవాళ్లకు అవినీతి డబ్బు సంపాదించడంకోసం మీరు అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ రాష్ట్రానికి, ప్రజల భవిష్యత్తుకు ప్రమాదకరం. అక్కచెల్లెమ్మల ఉసురు, యువత ఉసురు, ఆరోగ్యం రూపేణా ప్రజల ఉసురు మీరు పోసుకున్నట్టే. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ఇప్పటికే తిరోగమనం పట్టించారు. అవినీతి ధ్యేయంగా తెచ్చిన లిక్కర్ పాలసీతో రాష్ట్రాన్ని మరింత వెనక్కి లాగుతున్నారు. మీ చర్యలను వెంటనే సరిదిద్దుకోండి. లేకుంటే ప్రజల తరపున ఉద్యమిస్తాం.

# మద్యం షాపుల కేటాయింపు చంద్రబాబు పారదర్శకత, నిస్పాక్షికతకు ఉదాహరణ

మొదటి పేజి తరువాయి

**అమరావతి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా లిక్కర్ షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మద్యం షాపులు కేటాయించే డ్రా నేడు ఉదయం నుండి కొనసాగింది. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు. దీంతో లిక్కర్ షాపుల కేటాయింపుపై, ఏపీ మద్యం పాలసీపై చంద్రబాబును టార్గెట్ చేసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ వ్యాఖ్యలు చేశారు.

కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు

ప్రభుత్వ పనుల్లో రాజకీయ జోక్యం వద్దని చెప్పిన సీఎం చంద్రబాబు మద్యం సిండికేట్లను అరికట్టడంలో రాజకీయ చోద్యం చూస్తున్నారన్నారు వైఎస్ షర్మిల. ఎక్కడికక్కడే అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్లుగా ఏర్పడి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిసిందని వైఎస్ షర్మిల ఆరోపించారు. కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు దక్కాయంటే అసలేం జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ

మీ పారదర్శకత, నిస్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థం అవుతుందని చంద్రబాబును వైఎస్ షర్మిల టార్గెట్ చేశారు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని షర్మిల విమర్శించారు. సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. ప్రాణాలు పోతాయని హెచ్చరికలు చేశారని వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరిస్తే సరిపోతుందా?

కూటమి నేతలకు కాదని పొరపాటున ఎవరికైనా లాటరి చిక్కితే, లైసెన్స్ ఇస్తారా ? లేక 30 శాతం కమీషన్ ఇస్తారా ? లేకుంటే చస్తారా ? అంటూ బెదిరించారని వైఎస్ షర్మిల ఆరోపించారు. మమ్మల్ని కాదని మద్యం ఎలా అమ్ముతారో చూస్తాం అంటూ బహిరంగంగానే సవాళ్లకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. సీఎం గారు! ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరికలు జారీ చేస్తే సరిపోతుందా? చర్యలు ఏవి ? అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.

మీ పాపాల చిట్టాలు బయటపడకుండా ఇలా చేస్తున్నారా?

గత వైసీపీ "only cash" అని గుడిని మింగేస్తే ఇప్పుడు మీరు లింగాన్ని మింగేస్తున్నారు అంటూ చంద్రబాబును టార్గెట్ చేసి సెటైర్లు వేశారు. ప్రైవేటు పేరుతో తక్కువ ధర అని చెప్పి, మద్యం ఏరులై పారించి, వేల కోట్లు దోపిడీకి కూటమి సర్కార్ తెరలేపిందని మండిపడ్డారు. అందుకేనేమో మీ పాపాల చిట్టాలు రేపు బయటపడకుండా ఉండటం కోసం, పాత సర్కారు మద్యం స్కాములోని పాపాలపుట్టలు బద్దలుకాకుండా జాగ్రత్త పడుతున్నారన్నారు వైఎస్ షర్మిల.

# చంద్రబాబు నాకు స్ఫూర్తి..

మొదటి పేజి తరువాయి




రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు అవసరమని... చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసినవాళ్లమవుతామని చెప్పారు. అందుకే టీడీపీతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని అన్నారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఎన్నో దెబ్బలు తిన్నామని... తట్టుకుని నిలబడ్డామని చెప్పారు. పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని అన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తనకు ఇష్టం ఉండదని ఈ సందర్భంగా పవన్ అన్నారు. ఎంతో పారదర్శకంగా తమ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా పారదర్శకతతో పని చేయాలని సూచించారు. ఏ అధికారి అయినా తప్పు చేస్తే క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలంతా బాగుండాలనేదే తమ ఆకాంక్ష అని డిప్యూటీ సీఎం చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలని, పల్లెల్లో వెలుగులు నిండాలని అన్నారు. ఇవన్నీ జరగాలంటే వైసీపీ ప్రభుత్వం పోవాల్సిన అవసరం ఉందని... ఆ పార్టీని ఓడించేందుకు గట్టిగా కృషి చేశామని చెప్పారు. చంద్రబాబు బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. పరిపాలన వేరు, రాజకీయాలు వేరని చెప్పారు. 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు పవన్ శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నాటికి రోడ్ల పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రచించామని ఆయన చెప్పారు. అందుబాటులో ఉన్న ఉపాధి నిధులతో బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకొస్తున్నారని చెప్పారు. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం పంచాయతీ పనులు కొనసాగుతాయని అన్నారు. రూ. 4,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులు చేస్తున్నామని చెప్పారు.

# ఏపీకి బిగ్ అలర్ట్, 4 రోజులు దంచుడే- చంద్రబాబు ఆదేశాలు..!!

మొదటి పేజి తరువాయి



చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. అతి భారీ వర్షాలు ఉండే ప్రాంతంలో ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్ ?లు పంపి అలెర్ట్ చేయాలని, చెరువు కట్టల, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వం అప్రమత్తం

వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రెయిన్ ఫాల్ వివరాలను కూడా రియల్ టైంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అప్రమత్తతతో ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చేయాలన్నారు. కంట్రోల్ రూంల ఏర్పాటుతో ప్రజల వినతులపై వేగంగా స్పందించా లని సూచించారు సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా చెరువులు, రిజర్వాయర్లు నిండేలా ఇరిగేషన్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

నాలుగు రోజులు వర్షాలు

ప్రస్తుతం నెల్లూరులో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని అధికారులు సీఎంకు వివరించారు. మంగళవారం నుంచి వర్షాల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలో అవసరమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ సిద్దంగా పెట్టినట్లు అధికారులు వివరించారు.. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. భారీ వర్షాలు, ఆయా ప్రాంతాల్లో అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై సీఎం సమీక్షించారు.

# ఆంధ్రప్రదేశ్‌కి వర్ష సూచన.. తితిదే కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి



తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. విపత్తు నిర్వహణ ప్రణాళికపై తితిదే అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఈవో శ్యామలరావు వర్చువల్ విధానంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో తితిదే జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 15న సిఫార్సు లేఖలు అనుమతించకూడదని, అలాగే భక్తుల భద్రత దృష్ట్యా బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో ప్రకటించారు. అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఈవో సూచించారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో తితిదే 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్రణాళిక మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు చెప్పారు. ఈవో స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈవో ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. "ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలి. ఐటీ విభాగం వారు భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల తయారీ కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి. ఇంజనీరింగ్ విభాగం వారు డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలి. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వేగంగా స్పందించేందుకు అగ్ని మాపక సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, తితిదే సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలి" అని అధికారులను ఈవో ఆదేశించారు.

# చంద్రబాబు యాక్షన్ ప్లాన్ సిద్ధం

అధికారం వచ్చాక కూడా కనీస ఉపశమనం లేకుండా పోయిందని కేడర్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. వివిధ సందర్భాల్లో పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబుతో పాటు, ఆయన తనయుడు నారా లోకేష్ దృష్టికి పార్టీ నాయకులు తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం లోని ఓ ఎమ్మెల్యేపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం అందింది. ప్రభుత్వానికి, పార్టీకి సంబంధించిన అంశాలను ఆ ఎమ్మెల్యే లీక్ చేస్తున్నట్లు టిడిపి అధిష్టానం తెలిసింది. ఇలాంటి అంశాలపై ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా అరా తీయించిన తర్వాతనే చంద్రబాబు తన ఎమ్మెల్యేల పట్ల సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. అలాంటి నియోజకవర్గాలలో జరుగుతున్న పరిణామాలపై దృష్టి సారించి చర్యలకు సిద్ధమైన టిడిపి హైకమాండ్ సమస్యలు ఉన్న నియోజకవర్గాలలో మండలాల వారీగా పార్టీ కోసం కష్టపడిన నాయకులను గుర్తించి త్రీమెన్ కమిటీలు వేసే దిశగా అడుగులు వేస్తున్న టిడిపి అధినేత. పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారు, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరు ఆర్థికంగా అండగా నిలిచారు, ఏ నాయకుడు ఎంతమేర పార్టీ కోసం పనిచేశారు అనేది పూర్తి సైంటిఫిక్ డేటా అధినేత తన వద్ద ఉంచుకోని అంతర్గతంగా సమీక్షిస్తున్నారు. దీంతో సమస్యలు ఉన్న నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు ఝలక్ తప్పదని విశ్లేషకులు బావిస్తున్నారు.

ఏ నాయకుడిని, కార్యకర్తని పార్టీకి దూరం కానివ్వడానికి వీలు లేదు అని, ఏ స్థాయి నాయకుడికి అయినా నష్టం జరగడానికి వీలు లేని విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న టిడిపి హైకమాండ్. 2014-2019 మధ్య తరహాలో శాసనసభ్యుల మీద పార్టీని వదిలేసి నష్టపోయిన పరిస్థితి కనపడింది. మరలా అదేవిధంగా వ్యవహరిస్తే కొన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు చేసే అరాచకాలు, అక్రమ సంపాదన, క్యాడర్ ని నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలతో రాబోయే ఎన్నికలలో పార్టీ తీవ్రంగా నష్టపోతుంది అని అధిష్టానం బావిస్తుంది. ముఖ్యంగా పార్టీ సెంట్రల్ ఆఫీసుకి కనుక ఎమ్మెల్యే వలన ఇబ్బంది పడుతున్నాం అని గాని, ఏదైనా సమస్య ఎమ్మెల్యే పరిధిలో ఉన్నప్పటికి కూడా పరిష్కరించలేకపోవడం , కొన్ని చోట్ల కార్యకర్తలు ఆగ్రహాలతో కట్టలు తెంచుకోని రోడ్లపైకి రావడం, మీడియా ముందు వారి ఆవేదన వెలిబుచ్చడం వంటి వాటి గురించి సదరు ఎమ్మెల్యే లపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీరు మీ నియోజకవర్గాలలో సమన్వయం చేసుకోలేకపోవడం వలనే కదా వారు సెంట్రల్ ఆఫీసు వరకు వచ్చి వేడుకుంటున్నారు, దీని పై సదరు ఎమ్మెల్యే లను ఉద్దేశించి "ఇంత అసమర్ధంగా ఉన్నారా, ఒంటెద్దుపోకడ మంచిది కాదు అని ఆ ఎమ్మెల్యేలపై అధినేత ఆగ్రహిస్తున్నారు. రాజకీయాలలో భేదాబిప్రాయాలు ఉండటం సహజం, వాటిని చర్చించుకోని సమన్వయం చేసుకోవాలి, అంతే కానీ క్యాడర్ ను గాలికి వదిలేస్తా అంటే పార్టీ హైకమాండ్ చూస్తూ ఊరుకోదు అని కొందరు సీనియర్ నేతలకు బాబు చురకలు అంటించారు అని తెలిసింది. దీంతో కొందరి ఎమ్మెల్యేల పనితీరును పార్టీ ఇంటిలిజెన్స్ టీంల ద్వారా సమాచారాన్ని అధినేత ఇప్పటికే తెప్పించుకున్నారు. కొంత సమయం వేచిచూసి సరిదిద్దుకుంటారా సరే, లేదంటే పార్టీ సొంత యాక్షన్ ప్లాన్ తో నియోజకవర్గాలలో పార్టీని క్యాడర్ ని బలోపేతం చేయాలనే ఆలోచనతో ఉన్నారు. విజయదశమి తరువాత దీనిపై అధినేత పార్టీ ముఖ్య నేతలతో చర్చించి ముందుగా మరీ క్యాడర్ ఎక్కువగా ఇబ్బంది పడుతున్న ఓ పది నియోజకవర్గాలలో దీన్ని అమలు చేయాలని బావిస్తున్నారు. అధినేత ఇలాంటి నిర్ణయాలు తీసుకోని కార్యకర్తలను క్యాడర్ ను కాపాడటం ముమ్మందు కూడా పార్టీకి మంచి రోజులు ఉంటాయి అని టిడిపి క్యాడర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎంపీ బి కే. ఎమ్మెల్యే కందికుంట



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కదిరి పట్టణంలో సోమవారం ఎంపీపీ పార్థసారథి స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నా క్యాంటీన్ ని ప్రారంభించారు. మొదట తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ తో కలిసి ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే పార్థసారథి తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిన్నారం వెంకటేశం గౌడ్



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారికి దసరా శుభాకాంక్షలు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆదివారం సాయంత్రం మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ని వారి నివాసం లో మార్యదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ,ఆదర్శ్ రెడ్డి ,జిన్నారం వెంకటేష్ గౌడ్, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ,సూర్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అక్క అభిమాని పాదయాత్ర

### ఎమ్మెల్సీ కవిత జైలు నుండి త్వరగా బయటకు రావాలని మొక్కు మొక్కిన గుమ్మడిదల యువకుడు ఎండి.యూనిస్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఈ రోజు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల యువకుడు ఎండి.యూనిస్ ఎమ్మెల్సీ కవిత ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకొని ప్రజల లోకి రావాలని గుమ్మడిదల సిజిఆర్ క్యాంపు కార్యాలయం నుండి కొల్చారం దర్గా వరకు పాదయాత్ర చేస్తున్న యూనిస్ ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ములగోవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ శాల్వా పూలమాలతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, నరహరి, మొగులయ్య, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, యాదగిరి, వెంకట్ రెడ్డి, పెంటయ్య తదితరులు పాల్గొన్నరు.

## యువత అబ్దుల్ కలాం ఆశయాలను, నిబద్ధతను అనుసరించాలి

### యారవ శ్రీనివాసులు (ఏఎంసీ ఛైర్మన్ కనిగిరి)





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): నేటి యువత మాజీ రాష్ట్రపతి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం బాటలో నడవాలని ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్వయంకృషి సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన కలాం భారత దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన వైనం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, జీవితాంత%శీ% దేశ ప్రతిష్టత కోసం తపించిన దేశభక్తుడు ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిడుగు. శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షేక్ గౌస్ బాషా, ఆర్ఆర్ రఫీ, మాచర్ల రహిమాన్,పులి నాయబ, మితికల.నారాయణ, మిలటరీ ఖాసిం, సంస్థ సభ్యులు సయ్యద్ జిలాని భాష, షేక్ జిలాని, కే వెంకటనారాయణ, వాయునేని రాఘవ, సరాబుచంద్ర తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నివాళులర్పించిన వైసీపీ నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పామూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన పామూరు మండలం వైసీపీ నాయకులు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పట్టణ అధ్యక్షులు షైక్ చాంద్ బాషా, మండల బూతు కమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, ఎస్టీ సెల్ శ్రీరామ్ శ్రీనివాసులు, సర్పంచ్ పైడాల వెంకటరెడ్డి, చల్లా నారాయణ, కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, తుపాకుల ఆంజనేయులు, షైక్ కాలేషా, కుందురు మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన పనితీరుతో ఆకట్టుకుంటున్న తూర్పుగోదావరి జిల్లా "మహిళా రక్షక్ టీం...



రాజమహేంద్రవరం, అక్టోబర్ 15 (శుభోదయం న్యూస్) విలేఖరి రవికుమార్ :జిల్లాలో మహిళల రక్షణకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మహిళలకు అండగా ఉంటున్న "మహిళా రక్షక్ టీం...రెండురోజులు క్రితం ఇంస్టాగ్రామ్ పరిచయంతో ఇంట్లో చెప్పకుండా పారిపోయి వచ్చిన మైనర్ బాలికలను, నిన్న రైల్వే స్టేషన్ నందు ఆపదలో ఉన్న మహిళను ఆకతాయి నుంచి కాపాడిన జిల్లా మహిళా రక్షక్ టీం.ఆర్టీసీ కాంప్లెక్స్ సమయం: రాత్రి 12 గంటల 15 నిమిషాలు.ఇద్దరు మైనర్ బాలికలు ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన ఒక మైనర్ బాలుడుతో ఇంట్లో చెప్పకుండా రెండు రోజులుగా కనిపించకుండా, రాజమహేంద్రవరం ఆర్టీసీ నందు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా, పెట్రోలింగ్ లో ఉన్న మహిళా రక్షక్ టీం వారిని గుర్తించి, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ కు సదరు మైనర్ బాలికల తల్లిదండ్రులను పిలిపించి, బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పచెప్పారు.....రైల్వే స్టేషన్ సమయం రాత్రి 01 గంట 20 నిమిషాలు.అర్ధరాత్రి రైల్వే స్టేషన్ లో ఒంటరిగా ఉన్న మహిళను ఒక ఆకతాయి టీజ్ చేయగా సదరు మహిళ కేకలు వేయగా, అక్కడే పెట్రోలింగ్ లో ఉన్న మహిళ రక్షక్ టీం సదరు వ్యక్తిని అదుపులోనికి తీసుకొని టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తీసుకుని వెళ్లి వార్నింగ్ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., మాట్లాడుతూ...ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే గుడ్ అండ్ ఎఫెక్టివ్ వర్క్ చేస్తూ, మహిళలకు అండగా ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం ను ప్రత్యేకంగా అభినందించినారు.

## వరల్డ్ రికార్డుకు పాల్గొనాలంటూ సాయిరాంకి ఆహ్వానం




విశాఖ, ఉమ్మడి జిల్లా బ్యూరో – షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. అంతర్జాతీయ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ కళావేదిక స్వయక్త ఆధ్వర్యంలో డా.కత్తిమండ ప్రతాప్ సారద్యంలో ఈ నెల అక్టోబర్ 19,20 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బుద్దాల కన్వెన్షన్స్ హాలునందు 24 గంటల పాటు నిర్విరామంగా జరిగే ప్రపంచ తెలుగు సాహిత్య కళ జాతర వరల్డ్ రికార్డులో పాల్గొనుటకు కవి, రచయిత, గాయకులు, సామాజికవేత్త ఎం.ఎస్. ఎస్. సాయిరాం కి ఆహ్వానం అందినది. పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేయుచున్నారు.గతంలో ఈయన అనేక సామాజిక రచనలు, చేయడం జరిగినది. వివిధ సాహితీ ప్రక్రియలలో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్. హారిక, డాక్టర్. జయశ్రీ కరిష్మా ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఆర్.వెంకట్రావు సీనియర్ అసిస్టెంట్ ఆనంద కుమార్, వైద్య సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## భూమి మీద ఉన్న జీవరాశులను, వృక్షాలను మానవజాతి సంరక్షించుకోవాలి



అనంతపురం, ఉమ్మడి జిల్లాల బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): మానవజన్మ తరించాలంటే ఈ విషయం మనం అందరము తప్పక గుర్తుంచుకోవాలి. మానవ జన్మకు ముందు మనము చూస్తున్న లక్షల జీవరాసులున్నాయి. వాటి జీవనానికి విఘాతం కలిగించకుండా అలాగే మనుషుల యొక్క జీవనానికి సహకరించడమే మానవత్వం. అదే దైవత్వం కూడా అది ఎప్పుడొస్తుందంటే, నిస్కామ్యకర్మ మనం నిర్వర్తించినప్పుడు మాత్రమే అంతటి మహత్కరమైన పుణ్యం వస్తుంది. కానీ కామ్యకర్మ చేస్తూ ఉన్నంతవరకు మనకూ ,ఇతర జీవరాసులకూ మనకు ఏమి తేడా ఏముంటుంది. అనంతమైన పుణ్యఫలం లభించాలంటే నిస్కామ్యకర్మ తప్పక ఆచరించాలి. ఇదే దైవాజ్ఞ అని డాక్టర్ భాస్కర్ నాయుడు ప్రముఖ పర్యావరణ వేత్త రాజయోగి..

## ఏపీ అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు





ఎర్రగొండపాలెం, మండలం రిపోర్టర్ – నారాయణ, (శుభోదయం న్యూస్):మైనార్టీ అక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ ఎండి ఫరూక్ సిబ్లి ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో భారతదేశంలో ఆణిముత్యము ప్రముఖ శాస్త్రవేత్త రచయిత భారతదేశం రాష్ట్రపతి భారతరత్న అవార్డు గ్రహీత ముస్లింల దిగుజ్జని దేశం గర్వించదగ్గ మనిషి ఏపీజీ అబ్దుల్ కలాం జయంతి పుష్కరించుకొని ఈరోజు ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు బ్రెడ్డు బిస్కెట్లు ఇవ్వడం చాలా మంచి కార్యక్రమాన్ని అలాగే అబ్దుల్ కలాం ఆశయాలను సిద్ధాంతాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇస్మాయిల్ వారు అన్నారు.

# బయోఎరువుల పేరుతో వ్యాపారుల చేతివాటం..

### మోసపోతున్న రైతులు లంచాల మత్తులో సంబంధిత అధికారులు




ఎర్రగొండపాలెం, నియోజకవర్గం ఇంచార్జి – కోటయ్య, (శుభోదయం న్యూస్): రసాయన ఎరువులు, పురుగుల మందులతో హాని జరుగుతోందన్న భావనతో రైతులు బయో ఉత్పత్తుల వాడకం వైపు మొగ్గు చూపుతున్నారు. భూసారాన్ని, పంటల నాణ్యతను కాపాడుకోవడానికి సేంద్రియ, జీవ ఎరువులను వినియోగిస్తున్నారు. దీనిని అదునుగా చేసుకుంటున్న వ్యాపారులు బయో ఉత్పత్తుల పేరిట మోసాలకు పాల్పడుతున్నారు. సరైన అనుమతులు లేకుండా పురుగులమందుల అవశేషాలను కలిగిన ఉత్పత్తులను విక్రయిస్తున్న దుకాణదారులు కర్షకులను ఆర్థికంగా దెబ్బతీసి క్యాష్ చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే కాలం కలిసిరాక, విత్తిన విత్తనాలు మొలకలు రాక, ఎదిగిన పంట కాపు కాయక.. పెట్టుబడి పెట్టిన రూ.లక్షలు మట్టిపాలవుతుండగా.. బయో మోసం మరింత నష్టం చేకూరుస్తోందన్న అభిప్రాయాలున్నాయి.తక్కువ ధరకు అమ్మవలసి ఉన్న బయో ఎరువు మూడింతలు అదనంగా రైతులకు అంటగడుతున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలోనీ ఎర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల పెద్దారవీడు మండలాలలో బయో ఎరువుల అమ్మకాల్లో వ్యాపారులు అక్రమంగా లక్షలు రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు.కొన్ని బయో కంపెనీలు సేంద్రియ, జీవ ఎరువుల పేరిట కనీస నాణ్యత లేకుండా తయారుచేసిన ఎరువులను నియోజకవర్గంలో కొందరు ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ దుకాణాల నిర్వాహకులు రైతులకు అంటగడుతున్నారు. కర్షకుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రూ.లక్షలు క్యాష్ చేసుకుంటున్నారు. కాగా గతంలో పలు ప్రాంతాల్లో పట్టుబడ్డ అనుమతులు లేని బయోఉత్పత్తులే దానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. 1996 నుంచి జీవ ఉత్పత్తులు మార్కెట్లోకి రాగా.. కొన్నేళ్లుగా వీటి వాడకం బాగానే పెరిగింది. ఇటీవల వందల కంపెనీలు తమ బయో ఉత్పత్తులను మార్కెట్లోకి తెచ్చాయి. కనీస లైసెన్సులు, పత్రాలు లేకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా ఎరువులను తయారుచేసి రైతుల నోట్లో మట్టికొడుతున్నాయి. సేంద్రియ ఎరువులు అమ్ముతున్నామని చెబుతూ దాని మాటున ఆయా ఎరువుల్లో పురుగులమందులకు సంబంధించిన రసాయనాలను కలుపుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బయో ఎరువులు, పురుగుమందుల అమ్మకాలు చేయొద్దని దుకాణదారులకు చెప్పినా.. వినకుండా బయ్యర్లు ఇష్టారీతిన బయో మందుల అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. బయో కంపెనీలు తమ ఉత్పత్తులు ఎరువుల చట్టంలోకి రావంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించి వ్యవసాయ శాఖ జోక్యం చేసుకోవద్దన్న ఉత్తర్వులు పొందుతున్నాయి. వాటిని అడ్డుపెట్టుకుని ఇష్టారీతిన విక్రయాలు సాగిస్తున్నాయి. బయో ఉత్పత్తుల అమ్మకాల్లో వ్యవసాయశాఖ జోక్యం చేసుకోవద్దన్న ఉత్తర్వుల కారణంగా నమూనాలకు సంబంధించి అనుమానిత ఉత్పత్తులపై ఫలితాలు వచ్చేవరకు వ్యవసాయశాఖ వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల రైతులకు ఇబ్బంది ఎదురైనప్పటకీ ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని కొందరు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీన్నే అదునుగా తీసుకుంటున్న కొందరు వ్యాపారులు నేరుగా అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అనుమతులు లేకపోయినా బుకింగ్‌లు...

బయోకంపెనీలకు సంబంధించి అనుమతులు లేకపోయినా గ్రామాల్లో తిరిగి బుకింగ్‌లు చేసుకుంటున్నాయి. ఏపీలోని గుంటూరుకు చెందిన కొన్ని బయో కంపెనీల నిర్వాహకులు ఇక్కడకు బయో ఎరువులు తెప్పిస్తున్నట్లు తెలిసింది.రైతుల పేర్లతో బుకింగ్‌లు చేసుకుంటున్నట్టు సమాచారం. అనంతరం ఇక్కడి రైతులను తమ ఆధార్‌కార్డులు తీసుకుని అక్కడకు వచ్చి స్టాకు తీసుకెళ్లమంటున్నట్టు తెలిసింది. అక్కడకు వెళ్లి తెచ్చుకుంటున్న రైతులకు నష్టం వాటిల్లినప్పటకీ ఇక్కడి అధికారుల జ్యూరిడిక్షన్ పరిధి దాటి ఉండటంతో ఏమి చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

### తనిఖీలు ఎక్కడ...?

కల్తీ జీవ, సేంద్రియ ఎరువుల అమ్మకాలు జరుగుతున్నాయని తెలిసినా వాటి అమ్మకాలు ఆపే హక్కు లేకుండా పోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఎరువులను స్వాధీనం చేసుకున్న అనంతరం ఆయా ఎరువుల శ్యాంపిళ్లను తీసుకుని టెస్టులకు పంపడం మినహా ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయంటున్నారు.. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని 5 మండలాల్లో 200 రూపాయలకు అమ్మాల్సిఉన్న ఓ మందు డబ్బా 800 వందల వరకూ రైతులకు వ్యాపారులు అంటగడుతున్నట్లు సమాచారం అందుతోంది.వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా వ్యాపారులు చెప్పేదే ధరగా ఉన్నట్లు తెలిసింది.అయితే పర్యావరణ పరిరక్షణలో భాగంగా, పంట ఉత్పత్తులు పెంచుకునేందుకు , భూసారం తగ్గకుండా కాపాడుకునేందుకు బయో ఉత్పత్తులను వాడటం మంచిదే అయినప్పటకీ ఆయా ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ :నియోజకవర్గ పరిధిలోని సింగినగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియం నందు వీరమాచనేని వజ్ర శేఖర్ రావు జ్ఞాపకార్థం భాను నగర్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ను సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, క్రికెట్ టోర్నమెంట్ టాస్ వేసి ప్రారంభించడం జరిగినది. నవ్యాంధ్రలో క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్రికెట్ టోర్నమెంట్ ని నేడు ప్రారంభించాము అని, క్రీడాకారులను అన్ని విధాలా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబబునాయుడు , సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులి గా తాను అన్ని విధాల పేర్లను ప్రోత్సహించి క్రీడాకారులకు అన్ని విధాల అండగా ఉంటానని. తక్షణం ఈ సింగినగర్ బసవపునయ్య స్టేడియాన్ని ప్రజలకు వాకింగ్ చేసుకోవడానికి, అలాగే యువత క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించుకునే విధంగా తీర్చి దిద్దుతామని ఈ సందర్భంగా యువతకు బొండా ఉమా, మాటిచ్చి , క్రీడాకారులకు ఎటువంటి అవసరం వచ్చిన తాను సహాయం చేయడానికి తాను ముందు ఉంటానని తెలియజేయడం జరిగినది.

## మద్యం దుకాణాలపై మిశ్రమ స్పందన



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్)::కూటమి ప్రభుత్వం వస్తే టిడిపి జనసేన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఆర్థికంగా మేలు జరుగుతుంది అని ఆశపడ్డ కార్యకర్తలకు ఒకింత నిరాశ ఎదురైనట్లు మద్యం టెండర్ల ప్రక్రియ చూస్తే అర్థమవుతుంది అని సగటు కూటమి కార్యకర్త అభిప్రాయపడుతున్నాడు. మద్యం టెండర్ల కోసం ఎదురుచూసిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు నిరాశే మిగిలినట్లు గుసగుసలు వినిపిస్తున్నవి. ఒక విధంగా చూస్తే మద్యం షాపులు ఎక్కువగా వైసీపీ వర్గాలకే లభించినట్లు తెలుస్తోంది.

### కోట్లు నష్టపోయిన టిడిపి నాయకులు



మద్యం షాపులు దక్కించుకొని కార్యకర్తలకు ఆర్థికంగా భరోసా కల్పించాలని ఆశపడ్డ టిడిపి నాయకులకు చేదు అనుభవం ఎదురయింది. మద్యం షాపుల కొరకు కోట్ల రూపాయలు ప్రభుత్వానికి డీడీలు తీసి షాపులు డ్రాలో లభించక పోవడం తో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా టిడిపి నాయకుల పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. ముఖ్యంగా లాభదాయకమైన మద్యం వ్యాపారంతో పార్టీ శ్రేణులకు కష్టపడ్డ కార్యకర్తలకు అండగా నిలువవచ్చు అని అనుకున్న టిడిపి నాయకుల ఆశలు ఆవిరైనట్లు టిడిపి నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. అయితే వైసీపీ నాయకులు దక్కించుకున్న మద్యం దుకాణాలపై కొంత అనుమానం వ్యక్తం అవుతుంది. మద్యం టెండర్లలో కూటమి నాయకుల నుంచి షాపులు దక్కించుకున్న నిర్వహణ మాత్రం అంత సులువు కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. సిండికేట్ గా ఏర్పడి మద్యం టెండర్లను తగ్గించుకున్న పలువురు వ్యాపారులు భారీ మొత్తంలో డీడీలు కట్టి నష్టపోయినట్లు తెలుస్తుంది. ఒకటి అర షాప్ లక్కీ డ్రాలో లభించిన ఒక్కొక్క సిండికేట్ లో సుమారు 20 మంది వ్యాపారులు కలిసి ఉండటంతో వారు నష్టపోయిన సొమ్మును తిరిగి రాబట్టుకునే కార్యక్రమం మొదలు పెడతారో లేక ప్రభుత్వ నిబంధనలతో వ్యాపారం సాగిస్తారో వేచి చూడాలి.

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా మాజీ మంత్రి ఆలపాటి రాజాని గెలిపించండి : బొండా ఉమా



విజయవాడ, (శుభోదయం న్యూస్), సెంట్రల్ రిపోర్టర్ : సింగ్ నగర్ లోని టిడిపి సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరావు, కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్ ఎల్ సి ఉమ్మడి అభ్యర్థి ఆలపాటి రాజా చే సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కార్యక్రమం గురించి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగినది. ముందుగా ఈరోజు మాజీ రాష్ట్రపతి, మానవతావాది, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బొండా ఉమ , ఆలపాటి రాజా, పూలమాలవేసి గన నివాళులు అర్పించడం జరిగినది. నవంబరు 6 వరకు దరఖాస్తుకు అవకాశం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియో జకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందిఅని.



ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఓటరు నమోదు ప్రక్రియ ఇప్పటి కే సెంట్రల్ నియోజకవర్గంలో మొదలు అయింది అని, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం అయింది అని. ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల 2024, అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరిస్తారు అని. డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ డిసెంబర్ 25 నాటికి అభ్యంతరాల పరిష్కారం డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియో జకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు గతంలో పట్టభ ద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నమోదు చేసు కున్న ఓటు ప్రస్తుతం ఉండదు అని. వారు కూడా కచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందే 2021, అక్టోబర్ నాటికి పట్టభద్రులైన వారు ఓటరుగా నమోదయ్యేందుకు అర్హులు అని. దరఖాస్తులు సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయం నందు కానీ తహసీల్దార్ కార్యాలయాల్లో అందించవచ్చు అని, లేకుంటే ఆన్లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు ఇందుకు సంబంధించి ఫారం18, 19ని నమోదు చేసి ఓటరుగా నమోదయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలి అని. ఈ సెంట్రల్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ,ఎంపీ ఎలక్షన్స్ లో అత్యధికంగా ఓట్లు నమోదు కావడం విశేషమని ప్రజలందరూ కూడా కోటమీ ప్రభుత్వానికి ఓట్లు వేసి వారి గత అరాచక ప్రభుత్వ పాలన నుండి విముక్తి కావాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా బొండా ఉమా మహేశ్వర రావు అలాగే విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేసినేని శివనాద్ (చిన్ని) అత్యధిక మెజారిటీతో గెలిపించారు అని. ఇప్పుడు జరగబోయేటువంటి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ లో డిగ్రీ చదువుకున్న ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకొని కూటమి ప్రభుత్వానికి మరల విజయాన్ని చేకూర్చాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, భారతీయ జనతా పార్టీ సెంట్రల్ నియోజకవర్గ కన్వీనర్ నామిశెట్టి వెంకట్, ముప్ప వెంకటేశ్వర్లు,ఎరుబోతు రమణారావు, లుక్కా సాయిరాం గౌడ్, దాసరి ఉదయశ్రీ, సింగం వెంకన్న తో పాటు డివిజన్ పార్టీ ఇంచార్జ్ లు,డివిజన్ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు ,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్, యూనిట్ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అత్తాకోడళ్లపై అత్యాచారఘటన బాధాకరం కేసును ఛాలెంజ్ గా తీసుకున్న ఎస్పి...




అనంతపురం, ఉమ్మడి జిల్లా బ్యూరో" నరేంద్ర"(శుభోదయం న్యూస్): సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై అత్యాచారఘటన బాధాకరం. కేసును ఛాలెంజ్ గా తీసుకొని.48 గంటల్లో నిందితులను పట్టుకున్నా పోలీసులు వ్యవస్థ. మహిళ భద్రత విషయంలో రాజీపడే ఆలోచన లేదు. టెక్నాలజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నా పోలీసులు నిందితుల్లో ముగ్గురు మైనర్లు ఉన్నారు. ఒక్కో నిందితుడిపై 30 వయసు ఉందని అతనిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. అని నిందితులకు కఠినమైన శిక్షపడేలా చర్యలు తీసుకుంటాం.అని అందుకే త్వరితగతిన విచారణకు ఈ కేసును ప్రత్యేకంగా కోర్టుకు అప్పగిస్తున్నాం. ఇలాంటి కేసుల్లో జాప్యం లేకుండా స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నాం. మహిళల భద్రత విషయంలో చిన్న ఘటన జరిగినా సీఎం నేరుగా మాట్లాడుతున్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు అని" సీఎం చంద్రబాబు నాయుడు", ఉప ముఖ్యమంత్రి "పవన్ కళ్యాణ్" ,మంత్రి అనిత ,పోలీస్ శాఖ తెలియజేయడం జరిగింది

## పల్లె ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యం

### తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దారపునేని రాజా నాయుడు



సిద్ధవటం, మండలం రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్, అక్టోబర్15 (శుభోదయం న్యూస్): పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో మంగళవారం జంగాలపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దారపునేని రాజనాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి కృషితో,ఏపీ రాష్ట్రాన్నిఅభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా ఒక రూపకల్పనగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక విజన్ గల నాయకత్వం కలిగిన పరిపాలనలో ముందుకు వెళ్తున్నారని గ్రామీణ పట్టణ అభివృద్ధి శాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్క్ పల్లెల్లో అప్పుడే కనిపిస్తూ ఉందని ఉపాధి హామీ నిధులతో భాగంగా జంగాలపల్లి గ్రామపంచాయతీలో ముసలి ఓబుల్ రెడ్డి అనే రైతుకు బర్రెల రేకుల షెడ్డు నిర్మాణానికి2,30,నిధులు సమకూర్చడంమరియుముసలి సుబ్బమ్మ అనే మహిళ రైతుకు పాడి పశువుల రైతుల రేకుల షెడ్డు నిర్మాణానికి1,85,రూపాయలుసమకూర్చడంఇవన్నీ కూడా రైతుల కుటుంబాలకు ఎంతో లాభ సాటిగా ఉన్నాయని గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పనులు ఎవరికి ఎటువంటి లాభ సాటి లేకుండా ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం అయిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలతో రైతులకు లాభసాటిగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి ఏపీవో నరసింహులు పంచాయతీరాజ్ ఏఈ,నాగరాజుగ్రామ మహిళా సర్పంచ్ వెంకటమ్మ వర్క్ ఇన్స్పెక్టర్ అతి కారి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నేతలు నాగభూషణం నాయుడు అయ్యప్ప నాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం!




టంగుటూరు, విలేకరి వెంకటేశ్వర్లు- (శుభోదయం న్యూస్) :- మండల పరిధిలోని మర్లపాడు కందులూరు గ్రామంల్లో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టంగుటూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రైతులకు నూతన సాంకేతిక పద్ధతుల గురించి వివరించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ అధికారి వై శివ మాట్లాడుతూ గేదెలకు ఇన్సూరెన్స్ గురించి పశువులు గొర్రెలకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించడం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకి సంబంధించిన రైతులు రైతు నాయకులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనడం జరిగింది.

## విశాఖ ఇన్చార్జి మంత్రిగా డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి!



టంగుటూరు, మండలం విలేఖరి- వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :- రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఇంచార్జి మంత్రులను నియమిస్తున్న విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమించడం జరిగిందని పార్టీ శ్రేణులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

## పల్లె పండుగ వారోత్సవాలలో పాల్గొన్న టీడీపీ నాయకులు...

### గ్రామాల అభివృద్దే రాష్ట్రభివృద్ధి : ఎస్. ప్రతాప్ యాదవ్



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్):రాష్ట్రంలో 14వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు నిరవధికంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండలం లోని బొంది మడుగుల గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ యండ చౌడప్ప,ప్రెసిడెంట్ సలహాదారులు ఎస్ ప్రతాప్ యాదవ్ ఆధ్వర్యంలో తుగ్గలి మండల టీడీపీ అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకట రాముడు చౌదరి పలువురు టీడీపీ నాయకులు పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.అనంతరం జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా తుగ్గలి మండల ఎపివో, గ్రామ పంచాయతీ సెక్రటరీ చిన్న వెంకటేష్, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ శంకర్ నేత్రుత్వంలో గ్రామంలోని బిసి కాలనిలో చాకలి ఈశ్వరయ్య ఇంటి దగ్గర నుంచి సుమారు వంద మీటర్లు సిసి రోడ్డు పనులకు పూజా కార్యక్రమాలతో టీడీపీ నాయకులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గ్రామ ప్రెసిడెంట్ సలహాదారులు ఎస్. ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో పల్లె ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని, రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశాలు బాగుంటాయని, గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు లాంటివని, గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపించే భాధ్యతను రాష్ట్ర డిప్యూటీ సియం కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామాల్లోని నాయకులకు పూర్తి భాధ్యతగా అప్పజెప్పడం సంతోషమని, గ్రామాల అభివృద్ధికీ నిరంతరం కృషి చేస్తామని గ్రామాల అభివృద్దే రాష్ట్రాభివృద్ధి అని టీడీపీ నాయకులు సర్పంచ్ సలహాదారులు ఎస్. ప్రతాప్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తుగ్గలి యు ఆర్ డి ఓ శ్రీహరి. ఎపివో హేమ సుందర్. పంచాయతీ సెక్రటరీ చిన్న వెంకటేష్. ఇంజనీరింగ్ అసిస్టెంట్ శంకర్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు మరియు టీడీపీ నాయకులు పెండేకల్ మాజీ సర్పంచ్ వీరేషప్ప. మామిళ్లకుంట తిమ్మప్ప. బొందిమడుగుల వీరేంద్ర. హుసేన్.వెంకటేష్. వై. జయచంద్ర. వెంకట రాముడు. సుంకన్న. ధనుంజయ. సుదర్శన్. రంగన్న. నేషే నాగేష్. మంగలి లక్ష్మీ నారాయణ. మనోహర్. కోదండ రాముడు. రామరావు. యు. సుధాకర్. కె. సుబ్బ రాయుడు. కె. పులికొండ. డాక్టర్ సురేష్. లక్ష్మణ స్వామి మరియు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పంట పొలాలను పరిశీలించిన ఎంఏఓ కే రాధా






ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం దోబగుంట్ల, నుచ్చు పాద గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంఏఓ కే రాధా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల ప్రభావంతో గుమ్మలంపాడు నల్ల రేగడి నేలలో వేసినటువంటి మినుము పైరును ఆమె పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో ఆకులు పసుపు రంగుగా మారినట్లు ఆమె తెలిపారు. కోత దశలో ఏ పంట లేనందు వల్ల పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని, రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు అధికంగా పడితే పంట దెబ్బ తినే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నవతరానికి స్ఫూర్తి అబ్దుల్ కలాం



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): సామాన్య కుటుంబంలో జన్మించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం నవతరానికి స్ఫూర్తి అని కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. అబ్దుల్ కలాం 93వ జయంతిని స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్. మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయంకృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు, అసామాన్యుడు కాగలరని కలాం నిరూపించారన్నారు. అలాగే ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడని, రామేశ్వర్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు వెళ్లగలడని నిరూపించారన్నారు. కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అన్న కలాం సందేశం యువతకు తారక మంత్రం అన్నారు. దేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిసైల్ మ్యాన్ అబ్దుల్ కలాం క్షిపణి శాస్త్ర విజ్ఞాన రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు గోరంట్ల లింగయ్య మాట్లాడుతూ ప్రజల రాష్ట్రపతిగా గుర్తింపు పొందిన అబ్దుల్ కలాం తన జీవితంలో ఎక్కువ సమయం విద్యార్థులను సరైన మార్గంలో నడిపించేందుకు అంకితం చేశారన్నారు. ఎంతోమంది విద్యార్థులకు ఒక గైడ్ గా ఉండి స్ఫూర్తిని నింపారన్నారు. ఆయన నేర్పిన పాఠాలు, బోధ యువతపై చెరగని ముద్ర వేసిందన్నారు. యువత ఎన్నో అద్భుతాలు సాధిస్తుందని దృఢంగా నమ్మే ఆయన టెక్నాలజీతో కూడిన విద్య దేశాభివృద్ధికి బాట వేస్తుందని విశ్వసించే వారన్నారు. రక్షణ రంగం, అంతరిక్ష రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. శాస్త్రవేత్తగా, సమాజంలోని ప్రతి వర్గాన్ని ప్రభావితం చేసిన రాష్ట్రపతిగా మన దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రిన్సిపల్ ఎస్. మోహన్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, సామాజికవేత్తగా, మానవతావాదిగా ప్రపంచానికి విలువైన సేవలు అందించారన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా ఎదిగి, దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టి ఆదర్శ వ్యక్తిగా కలాం నిలిచారని, విద్యార్థులు కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు, యుసిడి సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఋణ సదుపాయం సులభతరం చేయండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర




ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): నేషనల్ అర్బన్ లవ్లీ హుడ్ మిషన్ 2.0 ద్వారా కేంద్ర ప్రభుత్వం 6 క్యాటగిరి లో ఉన్న కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు ఋణ సదుపాయం కల్పించేందుకు పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం ను ఎంపిక చేసింది. అందులో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం విఎంసి ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలో ఉన్న




మీటింగ్ హాల్ నందు టౌన్ లెవెల్ బ్యాంక్ మేనేజర్లతో, యు సి డి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టులో భాగంగా విజయవాడలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ లాగానే 6 కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయాలని. ఆ గ్రూపులో ట్రాన్స్పోర్ట్, కన్స్ట్రక్షన్, డొమెస్టిక్, వేస్ట్, కేర్ వర్కర్లతో విడివిడిగా గ్రూపులను ఏర్పాటు చేయాలని యుసిడి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలాగే యు సి డి సిబ్బంది ఏర్పాటు చేసిన గ్రూపులకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించవలసిందిగా బ్యాంకర్లను కోరారు. గతంలో ఉన్న నేషనల్ అర్బన్ లైవ్లి హుడ్ మిషన్, ప్రధానమంత్రి స్వానిధి పథకం ద్వారా మంజూరు చేసిన లోన్ నిమిత్తం నగరంలోని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న మొత్తం 4808 మంది వీధి విక్రయ దారులకు అర్హత కలిగిన వారికి మొదటి, రెండవ మరియు మూడవ ట్రెంచ్ ఋణాలను త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా కమిషనర్ సమావేశానికి హాజరైన 19 బ్యాంక్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ ఋణాలు మంజూరు కొరకు ఫీల్డ్ స్టాఫ్ లైన ఆర్పీలు, సి ఓ లు, సోషల్ వర్కర్లు, సి డి వో లు, బ్యాంక్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు ఋణ సదుపాయం కల్పించేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రియాంక, 19 బ్యాంక్ కోఆర్డినేటర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు సి డి వెంకటేశ్వర్లు, యు సి డి సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ చేసిన వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య



సిద్ధవటం, మండల రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన సిద్ధవటం పశు వైద్యశాలను మంగళవారం వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య ఆకస్మిక తనిఖీ చేసి వెటర్నరీ వైద్యశాల సిబ్బంది వివరాలు సేకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఉద్యోగి సమయపాలన దిశగా వైద్యశాలకు రావాలని పల్లె ప్రాంతాల్లో సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండి తగు సలహాలు సూచనలు రైతులకు ఇవ్వాలని ఆయన అన్నారు ఈనెల 16వ తేదీ నుండి 31 వరకు జరిగే నట్టల నివారణ ప్రోగ్రాంలో ప్రతి ఒక్కరూ పాల్గొని నట్టల నివారణ పై రైతులకు తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీదేవి పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కడప డిఎస్పిని కలిసిన సిద్ధవటం మండల నేతలు



సిద్ధవటం, మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): కడప డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ వెంకటేశ్వరులను తన కార్యాలయంలో మంగళవారం కడ పాయపల్లె నేతలు శివరామిరెడ్డి నాగరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి మాట్లాడుతూ గతంలో సిద్ధవటం మండల ఎస్సైగా విధులు నిర్వహించి మండలంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న కడప డిఎస్పి వెంకటేశ్వర్లు మహోన్నత మైన వ్యక్తి అనిఆయన కొనియాడారు అన్నారు.

## ఈ పంట నమోదు పై సామాజిక తనిఖీలు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు




సిద్ధవటం, మండలం రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్): బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని సిద్ధవటం మండలం వంతాటి పల్లె రైతు సేవా కేంద్రంలో 2024 సీజన్ కు సంబంధించి ఈ పంట నమోదు పై తనిఖీ నిమిత్తం గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామసభలో ఏమైనా సందేహాలు ఉంటే ఫిర్యాదు ఇవ్వాలని ఆయన రైతులకు తెలియజేశారు పంట సాగు లేకున్నా ఇతర వివరాలు తప్పుగా నమోదు చేసిన స్థానిక రైతు సేవ కేంద్రంలో ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు రైతు సేవ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సీజన్లో పండించే పంటలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి రైతు సేవ కేంద్ర సహాయకులు మేకల ప్రేమ్ కుమార్, టి లక్ష్మీదేవి శివకుమార్ శిరీష మౌనిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం వడ్లపూడి 87వవార్డులో వార్డ్ అభివృద్ధిలో భాగంగా ప్రధాన కాలువ అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్). ఈ సందర్భంగా ఆయన సంబంధిత కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడుతూ జరుగుతున్న పనులు పట్ల నాణ్యతలో రాజీ పడొద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఇ ఇ . మ్ఆర్ఎస్ అప్పారావు. ఎఈ. మహాలక్ని నాయకులూ. రాజేష్, రామకృష్ణ,జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న లోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్





బాపట్ల, టౌన్ రిపోర్టర్ - చైతన్య (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న లోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ హరే రామకృష్ణ గారు పీడీ డ్వామా విజయలక్ష్మి గారు తహసీల్దార్ సుందరమ్మ గారు ఎంపిడిఓ వెంకటేశ్వర్లు గారు జడ్పీటీసీ కర్లపాలెం పిట్ల వేణుగోపాలరెడ్డి ఎక్స జడ్పీటీసి గుంపుల కన్నయ్య కర్లపాలెం మండల వైస్ ప్రెసిడెంట్ పఠాన్ ఖాన్ ఎక్స ప్రెసిడెంట్ పమిడి వెంకటరాజు జనసేన నాయకులు చిలకలా సురేంద్ర బాబు కర్లపాలెం సర్పంచ్ నక్కల లలిత కుమారి పంచాయతీ సెక్రటరీ సునీత పఠాన్ రాజేష్ మంతెన హరి జితేంద్ర వర్మ నక్క ప్రకాష్ రావు గవిని ప్రసాద్ కె ఏడుకొండలు తెలుగుదేశం జనసేన మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి దివ్యాంగుల జనసైనికుడు గోగనఆదిశేషు



బాపట్ల, (శుభోదయంన్యూస్) అక్టోబర్ 15 టౌన్ రిపోర్టర్ చైతన్య: బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి.రఘునాధ రెడ్డి గారి కలసి వినతి పత్రం అందించిన బాపట్ల జిల్లా జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల పట్టణ పరిధిలో చదువుకొని ఖాళీగా ఉన్న దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు పురపాలక షాపింగ్ కాంప్లెక్స్ నందు దుకాణం కేటాయింపులో రిజర్వేషన్ కల్పించి చిరు వ్యాపారం చేసుకుంటున్న దివ్యాంగులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల నాయకుడు పాత్రు బాలసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి





బాపట్ల, (శుభోదయం న్యూస్) అక్టోబర్ 15 టౌన్ రిపోర్టర్ చైతన్య : బాపట్ల పట్టణం ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలో మున్సిపాల్ ఆఫీస్ దగ్గర ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ రాజేష్ డి.రామ్మోహన్ నక్క ప్రకాష్ రావు గవిని ప్రసాద్ కె. ఏడుకొండలు కొక్కిరాల రాజేంద్ర సిరాజ్ జనసేన పార్టీ బాపట్ల నాయకులు కామిశెట్టి సాయిబాబు అబ్దుల్ కలాం అభిమానులు తెలుగుదేశం జనసేన మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి నవతరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది: డా" గుదే రాజారావు



బాపట్ల, (శుభోదయం న్యూస్) అక్టోబర్ 15 టౌన్ రిపోర్టర్ చైతన్య: డాక్టర్ గుదేరాజారావు మాట్లాతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆయన జీవితం నేటి నవతరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది భారత రక్షణ వ్యవస్థ తన కాళ్లపై తాను నిలబడటానికి ఆయన చేసిన కృషి అమూల్యం. ముఖ్యంగా క్షిపనులు తయారు చేయడంలో సొంత టెక్నాలజీని అభివృద్ధి చేసి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ఆయన పేరు దంచినారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తూ ఈ కార్యక్రమంలోదళిత బహుజన ఐక్యవేదిక కన్వీనర్ తురిమెళ్ళ అమ్మేశ్వరరావు వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులురేకులగడ్డ చంద్రశేఖరరావు బడుగు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు తెలియజేసిన మాచవరం ఎస్సి కాలనీ వాసులు




కందుకూరు, అర్బీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు మండలం మాచవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలం లో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నామని, గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు అర్జీలు రూపంలో విన్నవించుకున్న పట్టించుకోలేదని ఎస్సీ కాలనీ వాసులు తెలిపారు..మంగళవారం స్థానిక నాయకుల ద్వారా ఎస్సీ కాలనీలోని ప్రజల ఇళ్ళలోకి నీరు చేరుకున్న విషయం తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే పంచాయతీ అధికారులకు వర్షపు నీరు బయటకు పోయే విధంగా త్వరగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పంచాయతీ అధికారులు జేసీబీ ద్వారా ప్రత్యేక కాలువ తీసి నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాచవరం ఎస్సీ కాలనీ వాసులు ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదములు తెలిపారు..

## విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు

### మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, జిల్లా ప్రతినిధి - సంపత్, (శుభోదయం న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.




జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు.విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయితో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ పేషెంట్ విధుల సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, జిల్లా ప్రతినిధి - సంపత్, (శుభోదయం న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి ,మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోని అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ కౌంటర్లు, వార్డులను కలెక్టర్ పరిశీలించి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషంట్ చాంబర్ లో లిస్ట్ పేర్కొన్న ప్రకారం 4 వైద్యులు 12.40 నిమిషాలకు అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను కలెక్టర్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.వివిధ డాక్టర్లు ఏ రకమైన లీవ్ లో ఉన్నారో అడిగి తెలుసుకున్నారులీవ్స్ గురించి ముందుగా సూపరింటెండెంట్ కి ఇన్ఫర్మేషన్ ఇచ్చి సాంక్షన్ చేయించుకోవాలని తెలిపారు.విధులకు హాజరుకాని వైద్యులు తనను కలెక్టరేట్లో సాయంత్రం 4 గంటలకు కలవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని, ఔట్ పేషెంట్ విధుల సమయంలో వైద్యులు తమ ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తున్నట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయడానికి కూడా వెనకాడమని కలెక్టర్ హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో పత్తి కొనుగోళ్లకు రంగం సిద్ధం

పెద్దపల్లి, జిల్లా ప్రతినిధి - సంపత్, (శుభోదయం న్యూస్): పెద్దపల్లి జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులలో 2024- 25 వ సంవత్సరంనకు గాను కనీస మద్దతు ధరపై భారత పత్తి సంస్థ వారు పత్తిని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారని పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఖరీఫ్ 2024-25 సీజన్ కు గాను సుమారు 51,000 ఎకరాలలో పత్తి పంట సాగైనదని దాదాపు 4,70,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా కలదు.పత్తి పంట ఈ నెలాఖరు నుంచి మార్కెట్కు తీసుకురావడం ప్రారంభం అవుతుందని జిల్లాలో 3 మార్కెట్ల పరిధిలో 4 జిన్నింగ్ మిల్లులు అనగా పెద్దపల్లి మార్కెట్ పరిధిలో రెండు, సుల్తానాబాద్ మార్కెట్ పరిధిలో ఒకటి, కమాన్పూర్ మార్కెట్ పరిధిలో ఒకటి జిన్నింగ్ మిల్లులు కలవు.జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేయడం జరిగినది. పత్తి కనీస మద్దతు ధర 7521 ఒక క్వింటాల్కి (8% తేమ) నిర్ణయించబడినది. ప్రైవేటుపరంగా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సిసిఐ వారు కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు ఏర్పాట్లు చేయుటకు సర్వం సిద్ధంగా ఉన్నారు.సీసీఐ వారు పత్తి యొక్క తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉంటే మాత్రమే పత్తిని కొనుగోలు చేయుదురు.కావున జిల్లాలోని పత్తి రైతులందరూ ఇట్టి విషయాన్ని గమనించి పత్తి యొక్క ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు తమ పత్తిని ఎనిమిది నుంచి 12% తేమ ఉండేటట్టు చూసినట్లయితే, అట్టి పత్తిని జిల్లాలోని నాలుగు జిన్నింగ్ మిల్లు కేంద్రాల వద్ద సిసిఐ ద్వారా కొనుగోలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

## నమస్కారం, బాగున్నారా..
## నేను మీ జిల్లా కలెక్టర్... ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా..??



ఖమ్మం జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి, (శుభోదయం న్యూస్): నమస్కారం, బాగున్నారా, నేను మీ జిల్లా కలెక్టర్ ని, ఎలా నడుస్తున్నది వ్యాపారం, ఇక్కడి నుండి ఎక్కడి వరకు ఆటో నడుపుతారంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆటో డ్రైవర్ లు, ఫుట్ వేర్ యజమాని వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఖమ్మం బస్ స్టాండ్ కు ఆనుకొని షాదీఖాన వెళ్ళే రోడ్డులో ఉన్న ఫుట్ వేర్ షాప్ లోకి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా వెళ్లి వ్యాపారం ఎలా నడుస్తున్నది, రోజువారీ సంపాదన, కుటుంబ పోషణ, పిల్లల చదువు నేపథ్యం



మొదలగు వివరాలను షాప్ యజమాని సయ్యద్ బిలాల్ పాషా తో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యాపార నిమిత్తం చెప్పుల స్టాక్ ఎక్కడి నుండి తెస్తారు, దానికి పెట్టుబడి ఎలా వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారాలు చేసే వారి కోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా, అలాగే ముద్ర పథకం ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడి కోసం రుణాలు పొందవచ్చని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.తర్వాత బస్టాండ్ సిగ్నల్ ప్రాంతం మూల మీద ఆగి ఉన్న ఆటో స్టాండ్ వద్దకు వెళ్లి ఆటో డ్రైవర్ లతో మాట్లాడారు. ఆటో డ్రైవర్ లు రోజుకు ఎంత సంపాదిస్తున్నారు, కుటుంబ పోషణకు సరిపోతున్నాయా, ఆటో సొంతందా, కిరాయికి తెచ్చుకున్నారా వంటి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గా మీరే మా వద్దకే వచ్చి మాకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం చాలా సంతోషంగా ఉందని ఆటో డ్రైవర్ లు తెలిపి, ఖమ్మం నగరంలో 3 వేల వరకు ఆటోలు ఉంటాయని, ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆటో అడ్డాలు పెంచాలని , వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఖమ్మం జిల్లాలో పని చేసే మున్సిపల్ కార్మికులు, పంచాయతీ వర్కర్లకు ఇటీవల ఇన్సూరెన్స్ కల్పించామని, ఆటో డ్రైవర్ లు ప్రతి సంవత్సరం ఆర్.టి.ఓ. దగ్గర రెన్యువల్ చేసే సమయంలో కొంత మొత్తం చెల్లించడానికి ముందుకు వస్తే, ఆటో డ్రైవర్లకు కూడా ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని, దీనిపై త్వరలో జిల్లా స్థాయి ఆటోల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆటో అడ్డాల దగ్గర త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో చదువు తున్నారని తెలుపగా, గురుకులాలలో, ప్రభుత్వ బడులలో పిల్లలు ఎలా చదువుతున్నారు, టీచర్లు జవాబుదారీ తనంతో ఉన్నారా, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు హాజరవుతున్నారా వంటి వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు రెగ్యులర్ గా హాజరు కావాలని, ప్రభుత్వ బడులలో ఏదైనా లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటిని సవరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లల చదువులపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది, ఆటో డ్రైవర్లు వెళ్లినప్పుడు అవసరమైన మందులు ఇచ్చారా వంటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్ లకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను కలెక్టరేట్ కు వచ్చి కలవాలని, సమస్యల పరిష్కారానికి వీలైనంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ..



ఖమ్మం జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి, (శుభోదయం న్యూస్): ఖమ్మం పట్టణానికి చెందిన ముల్పూరి నారాయణ ఇటీవల మరణించగా మంగళవారం నాడు నగరం లోని బాలాజీ నగర్ నందు ఉన్న వారి నివాసానికి బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడు ప్రవీణ్, కుమార్తె ప్రశాంతితో పాటు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అలానే ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని అక్కడే విశ్రాంతి తీసుకుంటున్న డా.వైవీ రామారావు ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్ ఆంధ్రజ్యోతి, డాక్టర్ మిక్కిలినేని విజయకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండాకు చెందిన చల్లపల్లి రాధమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి రాధమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, రాధమ్మ కుమారులు సత్యనారాయణ, సీతారామయ్య, నాగేశ్వరరావు, దేవేందర్ రావు, శ్రీనివాసరావు, మనవడు చల్లపల్లి రవితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి నామ తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. నామ వెంట కనకమేడల సత్యనారాయణ, నాదెండ్ల సుధాకర్, మొండితోక జయకర్, రావూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీను, కొటారి రాఘవరావు, వాకదాని కోటేశ్వరరావు, అబ్బూరి రామన్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్ బాబు, కృష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



టేక్మాల్, మండలం రిపోర్టర్ – కృష్ణ, (శుభోదయం న్యూస్) : భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బొడ్మట్ పల్లి చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలాలి రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ వరకు ఎదిగిన మహానీయుడు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన టువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అందుకే యుఎన్ఓ అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం మన దేశానికి గర్వకారణం అంతేకాకుండా అబ్దుల్ కలాం గారు డిఆర్డిఓ ఇస్రో వంటి వాటిలో కీలక పాత్ర పోషించి దేశ ఖ్యాతిని చాటారు.ఇటువంటి మహనీయుని వేడుకలు ఘనంగా జరుపుకోవడం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మత్స్యశాఖ సంఘం డైరెక్టర్ భవాని అంజయ్య, పి ఏ సి ఎస్ మాజీ డైరెక్టర్ చీలపల్లి రవిశంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునదొడ్డి శ్రీనివాస్, కంకర భరత్ భూషణ్, కొటంగారి శంకరయ్య,గడ్డం పాండరీ, కంకర కృష్ణ, పట్లోళ్ల సాయి ప్రసాద్, దూదేకుల శాపోద్దిన్,శ్రావణ్, కొటంగారి పాపయ్య,ముద్దాపురం నాగప్ప,నాగరాజు, జమీర్,చెన్నయ్య,శ్రీను, మొగులయ్య,అబ్బాస్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ మీద బూట్‌క్యాంప్



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం 21 నుండి 25 వరకు "రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్" నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ %డ% ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – ఔరంగాబాద్ సహకారంతో ఐదు రోజుల బూట్‌క్యాంప్ నిర్వహిస్తోంది ని కళాశాల పిఆర్ఓ డాక్టర్ జిఎన్ఆర్ ప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈరోజు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు పోస్టర్‌ను విడుదల చేసి, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ (ఆర్‌పిఎ) అనేది డిజిటల్‌తో పరస్పర చర్య చేయడంలో మానవ చర్యలను అనుకరించడానికి సాఫ్ట్‌వేర్ రోబోలు లేదా "బాట్‌లు" ఉపయోగించి పునరావృతమయ్యే పనులను ఆటోమేషన్ చేసే సాంకేతికత అని అన్నారు. వర్క్‌ఫ్లోలు, బ్యాక్-ఆఫీస్ టాస్క్‌లు మరియు డేటా-ఇంటెన్సివ్ ప్రాసెస్‌లను ఇప్పటికే ఉన్న ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన మార్పులు అవసరం లేకుండా ఆటోమేట్ చేయగలదు. ఈ బూట్‌క్యాంప్ కోఆర్డినేటర్లు డాక్టర్ పి. రమేష్ బాబు మరియు శ్రీ కె. గంగాధరరావు మాట్లాడుతూ ఈ బూట్‌క్యాంప్‌లో పాల్గొనేవారు ఆర్‌పిఎ ఫండమెంటల్స్‌ను అర్థం చేసుకోవడం నేర్చుకోవచ్చని చెప్పారు. ఫైల్‌లు, ఫోల్డర్‌లు, ఎక్సెల్ ఆటోమేషన్, ఇమెయిల్ ఆటోమేషన్ మరియు వెబ్ వెలికితీత, అధునాతన సాధనాలు: పాల్గొనేవారికి ఐ క్యూ బాట్, డిస్కవరీ బాట్ వంటి అధునాతన ఆర్‌పిఎ సాధనాలను గురుంచి వివరిస్తారని తెలిపారు. ఈ బూట్‌క్యాంప్ కో కో-ఆర్డినేటర్లు డాక్టర్ టి. సత్యనారాయణ మూర్తి మరియు డాక్టర్ బి. స్వాతి సౌమ్య మాట్లాడుతూ అన్ని సెషన్‌లను ఎన్‌ఐఇఎల్‌ఐటి నిపుణులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆర్‌పిఎలో పాల్గొనేవారికి ఎమ్ ఈ ఐ టి వై మరియు ఎన్ ఐ ఎల్ ఐ టి నుండి సర్టిఫికెట్‌లు అందించబడతాయి. బూట్‌క్యాంప్ సమయంలో పొందిన సైద్ధాంతిక మరియు ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని మూల్యాంకనం చేయడానికి ప్రత్యక్ష ఆధారిత మూల్యాంకనం పరీక్ష నిర్వహించబడుతుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అధిపతి ప్రొ.ఎం. వేణు గోపాలాచారి మాట్లాడుతూ ఈ బూట్‌క్యాంప్‌లో ఆర్‌పిఎ యూజింగ్ ఆటోమేషన్ ఎనీవేర్ గురుంచి మరియు ఎక్సెల్ ఆటోమేషన్ స్ట్రింగ్ ఆపరేషన్స్ ఇమెయిల్ ఆటోమేషన్ వెబ్ ఎక్స్‌ట్రాక్షన్ గురించి చర్చించనున్నట్లు తెలిపారు.

## బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి కలెక్టర్ చెక్ అందజేత
## రూ. లక్ష 42 వేలు మంజూరు చేసిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, టౌన్ రిపోర్టర్ – మీర్జాపురం సంతోష్ (శుభోదయం న్యూస్): సిరిసిల్లలోని గణేష్ నగర్ కు చెందిన కోడం హరికిషన్ కుమారునికి బోన్ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నాడు. తమ కుమారుడిని ఆదుకోవాలని బాలుడి తండ్రి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దృష్టికి తీసుకువెళ్లారు .దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి రూ.ఒక లక్ష 42 వేల చెక్కు మంజూరు చేయగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.దీనితో బాలుడు తండ్రి కోడం హరికిషన్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెలుముల స్వరూపా తిరుపతి రెడ్డి , సిరిసిల్ల జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝా కి కృతజ్ఞతలు తెలిపారు.

## జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య




కామారెడ్డి జిల్లా ప్రతినిధి – పోచయ్య :- (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలం మల్లాయి పల్లి గ్రామానికి చెందిన గడ్డం భూమయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎలాంటి చికిత్స తీసుకున్నా కూడా అతని ఆరోగ్యం నయం కాకపోవడంతో డబ్బులు వృధాగా ఖర్చు అవుతున్నాయని బాధపడుతుండేవాడు. మంగళవారం నాడు ఇంటి నుండి బయటకు వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి వెళ్ళినాడు. ఆ తర్వాత భూమయ్య భార్య అయిన పద్మకు తన గ్రామస్తులు తన భర్త ఆయన భూమయ్య గ్రామ శివారులో గల గడ్డం లక్ష్మీకాంతం గారి పొలంలో గల చింత చెట్టుకు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని చెప్పగా ఇట్టి విషయమై పద్మ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపినారు.

## అద్దె చెల్లిస్తేనే తాళం తీస్తాం
## ఎంజెపి గురుకుల పాఠశాల భవన యజమానులు





రేగొండ, మండలం రిపోర్టర్ – మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండలంలో ఏడాదికాలంగా అద్దె బకాయిలు చెల్లించనందుకు రేగొండ మండలంలోని లింగాల క్రాస్ వద్ద గల తెలంగాణ మహాత్మా జ్యోతి రావు పూలె బాలికల గురుకుల పాఠశాల నిర్వహిస్తున్న ఇంటి యజమాని అలాగే రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలె బాలుర గురుకుల పాఠశాల కు మంగళవారం ఉదయం గురుకుల పాఠశాలల గేటు కు తాళం వేసుకున్నారు. సెలవులు ముగించుకొని పాఠశాల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రిన్సిపాల్ తో పాటు ఇతర సిబ్బందిని లోనికి వెళ్లనివ్వలేదు. దీంతో వారంతా పాఠశాల ముందు రోడ్డుపైనే ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఇంటి యజమానులు చిర్ర మహేందర్, కటకం రాజు లు మాట్లాడుతూ గత 8 మాసాలుగా ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల అద్దె బకాయిలు చెల్లించాలని పేర్కొంటూ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి విసిగిపోవడంతో పాటు చివరకు భవనాలకు తాళాలు వేస్తామని నోటీసులు ఇచ్చామని, అయినా ప్రభుత్వానికి స్పందన లేదని అన్నారు. బకాయిలు చెల్లించిన పిదపనే తాళాలు తీస్తామని స్పష్టం చేశారు.

## రక్తదానం చేయండి ప్రాణాన్ని నిలబెట్టండి
## సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్) రిపోర్టర్ డి భాస్కర్: రక్తదానం చేయండి ప్రాణాన్ని నిలబెట్టండి అంటూ సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామ పరిధిలో వివేకనంద స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్వయంగా తానే రక్తదానాన్ని చేశారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఒక మనిషి ప్రాణాపాయ పరిస్థితుల్లో అత్యంత ఉపయోగపడేది కేవలం రక్తమేనని అన్నారు. రక్తదానం చేసి ప్రాణాలను నిలబెట్టావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యోగ గురువ సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి, నాయకులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మిస్సైల్ మ్యాన్ కి ఘన నివాళి
### ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్




పటాన్చెరు, (శుభోదయం న్యూస్) రిపోర్టర్ – డి భాస్కర్ : డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ నివాళులు అర్పించారు. స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి పటాన్ చెరు పట్టణంలోని కలాం విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ రక్షణ రంగ పటిష్టత కోసం కలాం చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మక్దూమ్ అలీ ఖురేషి, వంగరీ అశోక్, శ్యామ్, కిష్టయ్య, పటాన్చెరువు డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ప్రాథమిక పాఠశాల ఆధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను తుఫాను
## పునరావాస కేంద్రానికి తరలించిన ఎస్ఐ అంకమ్మ



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఉలవపాడు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఉలవపాడు లోని లోతట్టు



ప్రాంతమైన తిరుపతికుంట కాలనీ పూర్తిగా జలమయమైనాయి. అక్కడ నివాసముంటున్న యాభై కుటుంబాలు సుమారు 150 మంది ఇబ్బంది పడుతున్న తరుణంలో,ఈ విషయాన్ని తెలుసుకున్న ఉలవపాడు ఎస్సై అంకమ్మ ఆ కాలనీవాసులను పోలీసు వాహనంలో మన్నేటికోట తుఫాను పునరావాస కేంద్రానికి చేర్చారు.ఈ సందర్భంగా వారు ఉలవపాడు ఎస్సై అంకమ్మకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## కావలి సర్కిల్ లో 17 మద్యం దుకాణాలను లక్కీడ్రా ద్వారా సొంతం చేసుకున్న విజేతలు వీరే..




కావలి (శుభోదయం న్యూస్) : కావలిసర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలకు సోమవారంనిర్వహించినలక్కీడ్రాలో 17 మందివిజేతలుగా నిలిచిదుకాణాలుదక్కించుకున్నారని కావలిప్రోహిబీషన్ ఎక్సైజ్ సీఐ సుంకర శ్రీనివాసులుమంగళవారం ఒకప్రకటనలోతెలిపారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోఆరు మద్యందుకాణాలు, కావలిరూరల్ మండల పరిధిలోనాలుగుమద్యం దుకాణాలు, బోగోలుమండల పరిధిలోనాలుగు, జలదంకి మండలానికిమూడుమద్యం దుకాణాలకు లక్కీడిప్ ద్వారాషాపులుకేటాయించామన్నారు. కావలిమున్సిపాలిటీ పరిధిలో 43వ నెంబర్ గలమద్యం దుకాణాన్ని చావమహేశ్వరరావు, 44వ నెంబర్ మద్యందుకాణాన్ని ఇస్కా విక్రమ్ కుమార్ రెడ్డి, 45, 49వ నెంబర్ మద్యందుకాణాలను పరిమిసులోచన, 46వనెంబర్ దుకాణాన్ని వి.భార్గవి, 47వ నెంబర్ దుకాణాన్ని ఎన్ శ్రీనాథ్ రెడ్డి, 48వమద్యందుకాణాన్ని సిహెచ్ మహేంద్ర, కావలిమండల పరిధిలో 49వ మద్యం దుకాణాన్ని ఓబయ్య, 50 వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని డి మహేష్, 51 వ నెంబర్ గలమద్యం దుకాణాన్ని మోర్ల శ్రీను, 52వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని ఇస్కా విక్రమ్ కుమార్ రెడ్డి జలదంకి మండల పరిధిలో 53వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని బి హరిబాబు, 54 నెంబర్ గల మద్యం దుకాణాన్ని పి మనీష్ , 55వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని ఎస్ బుజ్జమ్మ బోగోలు మండల పరిధిలో 56వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని కె తిరుమలేష్ , 57వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని భుజం శ్రీనివాసులు రెడ్డి, 58వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని మాలేపాటి సుబ్బారావు, 59వ నెంబర్ గల మద్యందుకాణాన్ని సానాపవన్ లు లక్కీడ్రాద్వారాదక్కించుకున్నారని సీఐ సుంకర శ్రీనివాసులు తెలిపారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే టిడిపి ధ్యేయం.... టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): గ్రామాలను అభివృద్ధి చేయడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు అన్నారు మంగళవారం మండలంలోని ముక్కెళ్ల ,మారెళ్ళ, రాంపల్లి, గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ 40 లక్షల తో సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు ,మండల ఉపాధ్యక్షులు వెంకట్రామ చౌదరి, సర్పంచు లు సుజాత, మనేంద్ర,, సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి, రామచంద్ర, మాజీ ఎంపిటిసి ఈడిగ వెంకట రాముడు, టిడిపి నాయకులు బర్మా విరేష్ తదితరులు భూమి పూజ చేసి సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ తుగ్గలి మండలానికి రూ 2 కోట్లు నిధులు మంజూరు చేశారని



తెలిపారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొజ్జన్న, మునెప్ప, ఆచారి, విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున, టిడిపి నాయకులు, సుభాష్ చంద్రబోస్, రాంపల్లి శ్రీనివాసులు, చాంద్ భాషా ,రఫీ, మామిల్లకుంట ఎడువలి తిమ్మప్ప, ఈ ఓ ఆర్ డి శ్రీహరి, ఏపీవో శ్యాంసుందర్, పంచాయతీ కార్యదర్శిలు రామాంజనేయులు, చిన్న వెంకటేష్ ,మనోహర్ , టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు ఏమాద్రి నాయుడు, బోయ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లు చేసిన అరాచకాల నుంచి వైకాపా నాయకులు తప్పించుకోలేరు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు, (శుభోదయం విలేఖరి):అక్టోబర్ 15: చేతుల్లో అధికారం ఉంది కదా అని అయిదేళ్ల పాటు చేసిన అరాచకాల నుంచి వైకాపా నాయకులె వరూ తప్పించుకోలేరని హెచ్చరించారు ప్రత్తిపాటి పుల్లారావు. నాటి దాడులు, దుర్మార్గాలపై ఇప్పుడు సీఐడీ నమోదు చేస్తున్న కేసులతో కొన్ని రోజులుగా వారి వెన్నులో వణుకు పుడుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్రం కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి, ఆయన అక్రమ అరెస్టు సందర్భంగానే నిప్పుతో ఆడుకోవ ద్దని హెచ్చరించామని, ఇప్పుడా ఫలితాలనే అనుభవిస్తున్నారన్నారు. యడ్లపాడు మండలం చెంఘీజ్‌ఖాన్‌పేటలో మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల నిర్మాణాలకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. కొండవీడు మేజర్ కాల్వ పరిధిలోని రైతులు ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కలిశారు. కొండవీడు మేజర్ కాల్వలో చెత్త పేరుకుపోవడంతో పాటు కొన్నిచోట్ల లీకేజీల బెడదతో పొలాలకు సక్రమంగా నీరందడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. లీకులు ఏర్పడి నీరు వృథాగా పోతుందని, ఫలితంగా దీని పరిధిలోని వందలాది ఎకరాలకు సాగునీరందడం కష్టమవుతోందని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచే ఎన్నెస్పీ డీఈకి ఫోన్ చేసి సమస్య తీవ్రతను ఎమ్మెల్యే ప్రత్తిపాటి వివరించారు. తక్షణమే కొండవీడు మేజర్ కాల్వలో చెత్త తొలగించి లీకులకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పంట కాల్వలకు మరమ్మతులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై అందించే డ్రోన్లు, ఇతర పరికరాల విషయమై వ్యవసాయశాఖ ఏడీఈతో మాట్లాడారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ వైకాపా – కూటమి ప్రభుత్వానికి మధ్య తేడా ఏంటో తెలుసుకోవడానికి పల్లె పం డగ వంటి కార్యక్రమాలే ఉదాహరణ అన్నారు. నాటి అయిదేళ్లు కొట్టండి, చంపండి అంటూ హిం స, విద్వేషాలతో అభివృద్ధిని బలిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఇప్పుడు సీఐడీ కేసు ల రూపంలో చేసిన తప్పులకు శిక్ష అనుభవించబోతున్నారని అన్నారు. చేసిన తప్పులకు ఈ అయిదేళ్లు వాళ్లకు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టే తిరగడానికి సరిపోతుందని ఎద్దేవా చేశారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు





చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 15: విద్యావేత్తగా, రాష్ట్ర పతిగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని నాయకులు అభివర్ణించారు. మంగళవారం పట్టణ ములోని రైతు బజార్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఫ్ ,ఎస్సి,ఎస్టీ,బి.సి సంఘాల నాయకులు మాట్లాడుతూ కలలు కనండి...వాటిని సాకారం చేసుకోండి అంటూ యువతలో స్ఫూర్తిని నింపిన మిస్సైల్ మ్యాన్ అని కొనియాడారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించి, దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శనీయని అబ్దుల్ కలాం జయంతికి మనస్ఫూర్తిగాకి నివాళ్ళు అర్పించటము అదృష్టంగా భావిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థలో ఇంజనీర్ గా పనిచేశారని, బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశారూ. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించారు.కలాం తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారన్నారు. ఈ విధంగా కలాం గురించి ఎంత చెప్పినా తక్కువేనని మనస్ఫూర్తితో ముందుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలోబి. శ్రీను నాయక్, బి.చిన్న నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, కొండ్ర ముట్ల నాగేశ్వరరావు,బి.రాంబాబు నాయక్, సలికినిడి నాగరాజు, యం. వెంకటేష్ నాయక్, పుట్టా వెంకట బుల్లోడు, భూపని వెంకట్, పోతన బోయిన శంకర్, కాకాని రోశయ్య, కంచర్ల శ్రీనివాసరావు,కె.వాగ్యా నాయక్ ,రాచపూడి వెంకట్,కుంభ నాగేశ్వరరావు, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ లే అవుట్ల పై అధికారుల కొరడా

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన నుడా అధికారులు, సచివాలయ సిబ్బంది..





నెల్లూరు, జిల్లా ప్రతినిధి – శివాజీ ( శు భోదయం న్యూస్): సైదాపురం పంచాయతీ పరిధిలోని పూత వేట దూరంలో నయార పెట్రోల్ బంక్ సమీపంలో ని వెనుక వద్ద వెలసి ఉన్న పలు అక్రమ లే అవుట్లకు నుడా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక సచివాలయం కార్యదర్శి ఇంద్రాణి,సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.సర్వే నెంబర్ స్థలాల్లో నుడా అనుమతి లేకుండా అక్రమంగా ప్లాట్లు వేశారని అధికారులు తెలిపారు.ఎవరైనా కొనుగోలు చేస్తే చట్ట విరుద్ధమని హెచ్చరించారు.రిజిస్ట్రేషన్లు,భవన నిర్మాణ అనుమతులు తమ అనుమతి పొందే వరకు చేయకూడదని పేర్కొన్నారు.జిల్లా పంచాయితీ అధికారి డీపీవో,నుడా వైస్ చైర్మన్ ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు.ఈ అనాధికార లేఅవుట్ కు గ్రామపంచాయితీ నుండిగాని డి.టి.పి.సి.నుండిగాని,ప్రభుత్వం నుండిగాని ఎటువంటి అనుమతులు లేవు.కనుక అమ్మిన కొనిన చట్టరిత్యా నేరము అని సైదాపురం పంచాయతీ కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి ఇంద్రాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధరాత్రి బి ఆర్ ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు సిగ్గు చేటు......

### మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం



దోమ, (శుభోదయం న్యూస్ ): వికారాబాద్ జిల్లా పూదూరు మండలం దామగుండంలో ఈరోజు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేవి రాడార్ స్టేషన్ శంకుస్థాపన ఉందని ముందస్తుగ వైస్ ఎంపీపీ మల్లేష్ సర్పంచుల మాజీ అధ్యక్షుడు రాజి రెడ్డి దోమ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ గౌడ్ దోమ మండల %దీ=ూ% పార్టీ నాయకులను అర్ధరాత్రి 1:30"సమయంలో పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు చేసి దోమ పోలీస్ స్టేషన్కు తరలించిన దోమ ఎస్ఐ మరియు వారి సిబ్బంది..

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

57 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన మంత్రి సవితమ్మ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం లోని బీచిగానిపల్లి పంచాయతీ గొల్లపల్లి, బీచిగానిపల్లి,పాత్రగానీపల్లి ,వంగలపల్లి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 57 లక్షల రూపాయలు నిధులతో సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి మంత్రి సవితమ్మ భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని మంత్రి తెలిపారు, గ్రామాలలోని ప్రజల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మంతటా ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే రూ 4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం- రూ.4,500 కోట్ల నిధులతో చేపట్టబోతున్న 30 వేల పనులు 8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పనులు- 3 వేల కి.మీ. మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం ,500 కి.మీ. మేర బీటీ రోడ్ల నిర్మాణం,25 వేల గోకులాలు ఏర్పాటు10 వేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచ్‌లు అనేక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం లో లాగా కాకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఆ సమస్యను గుర్తించిన వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా నెరవేరుస్తున్నామన్నారు. మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా పనిచేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక కూటమి నాయకులు బిజీగానిపల్లి బాలాజీ, ధనాపురం సూరి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకోవాలి బిసివి వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : యువత దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రతి విద్యార్థి ఓ అబ్దుల్ కలాం గా ఎదగాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మంగళవారం బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి నిర్వహించారు. పెనుకొండలోని ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహాని కి పూజమాలలు వేసి నివాళుఉ అర్పించారు,ఈ సందర్భంగ బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ మాట్లాడూతు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో భారత దేశాన్ని అగ్రభాగాన నిలిపి ప్రపంచానికీ తన ఘనత చూపించి భారతదేశ గౌరవాన్ని పెంచిన మహనీయుడు కలాం అని,పేద ఇంటిలో పుట్టిన కూడా,కష్టపడితే సాధించలేదిని ఏది లేదు అంటు నిరూపించి,ఓ శాస్త్ర వేత్తగా రాష్ట్రపతిగ ఉన్నత స్థాయికి ఎదిగి అందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు,అదేవిధంగ ప్రతి విద్యార్థి ఓ అబ్దుల్ కలాం అవ్వాలనీ,ప్రతి యువత అబ్దుల్ కలాం ను ఆదర్సంగా తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక బృందం నాయకులు గౌరవ అధ్యక్షులు వెంకటేష్ , గౌరవ సలహదారులు, బాబు ప్రసాద్,బ్రాహ్మణపల్లి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్,ఉపాధ్యక్షుడు చల్లాపల్లి ఈశ్వర్,రాంపురం రామాంజనేయులు,శెట్టిపల్లి నరసింహులు, గౌరవ సభ్యులు ఆంద్రూస్ ,కోనాపురం మారుతి,కోనాపురం అంజి తదితరులు పాల్గొన్నారు. ు్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) యువత దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రతి విద్యార్థి ఓ అబ్దుల్ కలాం గా ఎదగాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ మంగళవారం బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి నిర్వహించారు. పెనుకొండలోని ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహాని కి పూజమాలలు వేసి నివాళుఉ అర్పించారు,ఈ సందర్భంగ బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ మాట్లాడూతు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో భారత దేశాన్ని అగ్రభాగాన నిలిపి ప్రపంచానికీ తన ఘనత చూపించి భారతదేశ గౌరవాన్ని పెంచిన మహనీయుడు కలాం అని,పేద ఇంటిలో పుట్టిన కూడా,కష్టపడితే సాధించలేదిని ఏది లేదు అంటు నిరూపించి,ఓ శాస్త్ర వేత్తగా రాష్ట్రపతిగ ఉన్నత స్థాయికి ఎదిగి అందరికి స్ఫూర్తిగా నిలిచారన్నారు,అదేవిధంగ ప్రతి విద్యార్థి ఓ అబ్దుల్ కలాం అవ్వాలనీ,ప్రతి యువత అబ్దుల్ కలాం ను ఆదర్సంగా తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక బృందం నాయకులు గౌరవ అధ్యక్షులు వెంకటేష్ , గౌరవ సలహదారులు, బాబు ప్రసాద్,బ్రాహ్మణపల్లి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్,ఉపాధ్యక్షుడు చల్లాపల్లి ఈశ్వర్,రాంపురం రామాంజనేయులు,శెట్టిపల్లి నరసింహులు, గౌరవ సభ్యులు ఆంద్రూస్ ,కోనాపురం మారుతి,కోనాపురం అంజి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రవేటు స్కూల్స్ లో 50% ఫీజు రాయితీ కల్పించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి.



స్టేట్ బ్యూరో –కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్):గుంటూరు : అక్టోబర్ 15ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో 50% ఫీజు రాయితీ కల్పించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఐఏఎస్ నీ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని అందిస్తూ సమాజ అభివృద్ధి ని కాంక్షిస్తూ గౌరవప్రదమైన పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగి ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రిడేషన్ కార్డు కలిగి వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల లో పనిచేస్తూ చాలిచాలని జీతాలతో ఆర్థికంగా వెనుకబడి సమాజ శ్రేయస్సుకై ముందుకు సాగుతున్న నేపథ్యంలో జర్నలిస్టు పిల్లల భవిష్యత్తు నిమిత్తం వారి యొక్క చదువు కొరకు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు కట్టి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత టిడిపి ప్రభుత్వంలో పాత్రికేయుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి అన్ని ప్రైవేటు పాఠశాలలో పాత్రికేయ జర్నలిస్టుల పిల్లలకు 50% డిస్కౌంట్ అందించడం జరిగింది. అయితే గత వైసిపి ప్రభుత్వంలో దీనిని అమలు చేయకపోవడం వల్ల అనేకమంది జర్నలిస్టు మిత్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని అప్పులు బాధలతో ఇబ్బంది పడుతున్న పడిన సందర్భాలు అనేకం ఈ నేపథ్యంలో నూతన కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టు పిల్లల చదువు నిమిత్తం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ అందించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి జర్నలిస్టుల యొక్క సంక్షేమం కోసం కృషి చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ కనపర్తి రత్నాకర్, జిల్లా కమిటీ సభ్యులు పట్నాల సాయి కుమార్, అజయ్ ఇండియన్, శామ్యూల్, వేముల రాజేష్, కొండవీటి పుల్లారావు, మహేష్ వరదల, సుధీర్, సయ్యద్ కరిముల్ల, యం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సోమిద్దులపల్లి ఎస్సై







అనంతపురం, ఉమ్మడి జిల్లా బ్యూరో"నరేంద్ర" (శుభోదయం న్యూస్),: ఈరోజు సోమందేపల్లి మండలంలో మారుతి నగర్ ఏరియా లో మీటింగ్ ఏర్పాటుచేసినపోలీస్ అధికారులు ఎందుకంటే అక్కడి ప్రజలకు భయం భయంగా మారడం జరిగింది .ఎందువలన అంటే "బైక్ దొంగతనాలు "ఇండ్లలో ఉన్న డబ్బు ,బంగారం ,దొంగతనాలు గురుంచిజరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు ఎవరి మీదైనా అనుమాన వచ్చినట్లయితే పోలీసు అధికారులకు తెలియజేయాలని. ప్రజలందరూ ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఎవరు సమస్య మాకెందుకు అని అనుకోకుండాఅనుకోకుండా అది మన సమస్య మన అందరి సమస్య అని గుర్తుపెట్టుకొని ప్రజలందరూ పోలీసు అధికారులకు సహకరించాలని అధికారులు ప్రజలకి తెలియజేశారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ ఎవరి బైకుకు వారి ఇళ్లలో పెట్టుకోవాలి లేదా వీల్ చైను వేసి లాక్ వేసుకోవాలి.ఎవరైనా సరే ఇళ్ల,ఎక్కడికైనా ఊర్లకు వెళ్లేటప్పుడు ఇంటి నుండి వెళ్లే టప్పుడు బంగారం ,డబ్బు కొంచెం అయితే మీతో పాటు తీసుకెళ్లాలి.ఎక్కువ మొత్తములో ఉంటే బాంక్ లాకర్ లేదా అకౌంట్ లో ఉంచుకోవాలి అని ప్రజలకు కలని వాసులకు,అలాగే ఆ చుట్టుపక్కల కాలని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు.ఎవరైనా ఎక్కువ రోజులు ఊర్లు వెళితే మాకి సమాచారం ఇచ్చి వెళ్లాలని తెలుపుతున్నారు.ఎస్సై సోమద్దులపల్లి.

## అక్టోబర్ 16వ తేది జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలకు సెలవు: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): తిరుపతి,అక్టోబర్15: అక్టోబర్ 16వ తేది బుధవారం తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మరియు వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 16న బుధవారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

## పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సహాయక చర్యలు అందించడానికి పోలీస్ బలగాలు, బృందాలు సర్వసన్నద్ధం

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్...




ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా:రానున్న 48 గంటలలో భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని, ప్రత్యేక బలగాలతో బందోబస్తు మరియు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అన్నారు. చెరువులు, కుంటలు నిండి,లోతట్టు ప్రాంతాలు, గండి పడే అవకాశాలపై ముందస్తుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు సహాయక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు సిబ్బందితో 18 టీములు ఏర్పాటు చేసినట్లు, ప్రతి టీములో 20 మంది సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బలగాలు సహాయక చర్యల నిమిత్తం సిద్ధంగా ఉన్నారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, సహాయచర్యలు నిమిత్తం తాళ్లు, బ్యాటన్లు, జేసీబీ మొదలగు సామగ్రి సంసిద్ధంగా ఉంచారు.

## భారతరత్న అబ్దుల్ కలాం జయంతి- నివాళులర్పించిన మంత్రి సవితమ్మ,



శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద భారతరత్న అబ్దుల్ కలాం జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కలాం విగ్రహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించి,భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడని ,అబ్దుల్ కలాం గారని దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి కలాం ఆయన జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరు పొంది భారతరత్న అవార్డు పొందారన్నారు,కలలు కనండి...వాటిని సాకారం చేసుకోండి" అని ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయని మంత్రి సవితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోమలో గ్యారిమి మాశికం..... ఘనంగా నిర్వహించిన ముస్లిం సోదరులు



దోమ, (శుభోదయం న్యూస్ ): దోమ మండల కేంద్రంలో మంగళవారం గ్యారిమి నెలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వాహించారు.సోమవారం రాత్రి ఊరేగింపుతో పీర్లకు దట్టి ర్యాలీ గా వెళ్లి బహుకరించారు.ముస్లిం యువకులు అట పాటలతో ఉత్సహంగా నిర్వహించుకున్నారు.ఈ ఉత్సవ కార్యక్రమం లో సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,మజీద్ పంతులు జులాని ,శివకుమార్ రెడ్డి,బుచ్చి రెడ్డి,,ముస్లిం సోదరులు ఖాజా పాషా,కమర్ మైనొద్దీన్,జావీద్,షబ్బీర్,సాజిద్ ఖాజా,మున్ని,ఖలీల్ రఫీక్, ముస్లిం మత పెద్దలు ముస్లిం యువ సోదరులు పెద్దఎత్తున పాల్గొని అన్న దాన కార్యక్రమం నిర్వహించారు..

## కందుకూరు అభివృద్ధి కమిటీ సమావేశం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):మంగళవారం సాయంత్రం కందుకూరు పట్టణం లోని ఆదిత్య హొటల్ నందు కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే , కందుకూరు నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ దివి. శివరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయ పట్నంలో ఉద్యోగ అవకాశాలు, నింజులో ఉద్యోగ అవకాశాలు ,రాళ్లపాడు ప్రాజెక్టు నుండి త్రాగునీరు సాగునీరు, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు, మందులు, గ్రామాలలో రోడ్లు నిర్మాణం, కందుకూరులో ట్రాఫిక్ సమస్య, రైతులకు ఎరువులు, పురుగులు మందు, విత్తనాలు, బ్యాంకుల ద్వారా ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు లోన్లు, విద్యార్థులకు,నిరుద్యోగ, యువతకు అందవలసిన సౌకర్యాల గురించి ఈ అభివృద్ధి మండలి చర్చిస్తుందని అన్నారు. ఈ విషయాలన్నీ మాజీ మంత్రి మహీధర రెడ్డికి, ప్రస్తుతం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి, ఎమ్మెల్సీలు మాధవరావు, శ్రీకాంత్ తదితరులకు తెలిపి వారి సహాయ సహకారంతో ముందుకు కదలాలని ప్రతిపాదించగా సభ్యులు అందరూ వారి అభిప్రాయాలను తెలిపి ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అనంతరం పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కందుకూరు నియోజక వర్గ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ దివి శివరాం, ఉపాధ్యక్షులుగా షేక్ రఫీ, పాలేటి కోటేశ్వరరావు (పికె), ప్రధాన కార్యదర్శిగా నేతి మహేశ్వర రావు, సహాయ కార్యదర్శులుగా బొక్క వెంకటేశ్వర్లు (బీవీ), బి సురేష్ బాబు, కోశాధికారిగా కాకుమాని మాధవరావు, కమిటీ సభ్యులుగా జాన రాజేంద్ర బాబు, పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి, ఒకల వెంకటేశ్వర్లు,అధికార ప్రతినిధులుగా రావులకొలు వెంకటేశ్వర్లు (ఆర్ వి), ముప్పవరపు కిషోర్, శాశ్వత ఆహ్వానితులుగా పోకూరి మాలకొండయ్య, చింతర బోయిన నరేష్ ,షేక్ హుస్సేన్, రేణుమాల అయ్యన్న, పొడపాటి శ్రీనివాసరావు, చేతిరాళ్ల గోపాల్ , ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి, ఆప్ జోనల్ - సి సమన్వయ కర్త నేతి మహేశ్వర రావు మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా ఏర్పడిన కందుకూరు నియోజక వర్గ అభివృద్ధి కమిటీ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, అదే విధంగా నియోజక అభివృద్ధి కోసం అందరితో కలిసి ముందుకు వెళ్తామని అన్నారు.

## అవాలతో అబ్దుల్ కలాం చిత్రం వేసిన రామకోటి రామరాజు

## మాతృ దేశాన్ని ప్రపంచం ముందు తలెత్తుకునేలా చేసిన మహానుభావుడు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): భారత మాజీ ప్రధాని, భారతరత్న అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆవాలతో అబ్దుల్ కలాం చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ మన జననం ఓ సాధారణమైనదే కావొచ్చు కానీ మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండాలని ఆయన చెప్పిన మాట మరువొద్దన్నారు. ప్రపంచం గర్వించదగిన శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు. జీవితాంతం దేశ ప్రతిష్ఠ కోసం తపించి అసమాన దేశభక్తుడు. భారత మాజీ ప్రథమ పౌరుడు, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు.

## గుంటూరు అభివృద్ధిని తన భుజస్కందాలపై వేసుకున్న ఎంపీ పెమ్మసాని...

కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కూటమి నేతలు




స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు, (శుభోదయం న్యూస్): గుంటూరు:ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నిరంతరం శ్రమిస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు గుంటూరు శంకర్ విలాస్ రైల్వే వంతెన విస్తరణకు అనుమతులిస్తూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరి 98 కోట్ల నిధులు విడుదల చేయటం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు. ఈ వంతెన నిమిత్తం కేంద్రమంత్రులతో , రైల్వే అధికారులతో పలు దఫాలుగా చర్చలు జరిపి అనుమతులు తెచ్చిన పెమ్మసాని చంద్రశేఖర్ చిత్రపటానికి మంగళవారం శ్రీనివాసరావుతోటలో కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గుంటూరు నడిబొడ్డులో ఉన్న బ్రిడ్జిపై నిరంతరం కొన్ని వేల ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు తిరుగుతాయని దీనితో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందన్నారు. నరకంగా మారిన ట్రాఫిక్ సమస్యపై ఎంతో మంది ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఇన్నాళ్లు ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన క్షణం నుంచి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పార్లమెంట్ పరిధిలోని అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి పెట్టారని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సంభందిత అధికారులతో, కలెక్టర్లతో , కమీషనర్లతో సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేశారన్నారు. ఈ క్రమంలో గుంటూరు ప్రజలకు కలగా మిగిలిపోయిన శంకర్ విలాస్ వంతెనను నాలుగు లైన్లుగా నిర్మించేందుకు అనుమతులు తీసుకురావటమే కాకుండా నిధులు కూడా విడుదల చేపించారన్నారు. ఇవే కాకుండా ప్రభుత్వాసుపత్రి సమగ్రాభివృద్ధికై తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారన్నారు. అలాగే రైల్వే అండర్ బ్రిడ్జిలు, తాగునీరు, సాగునీరుతో పాటూ , ఈ యస్ ఐ ఆసుపత్రి నిర్మాణాలు ఇలా అన్ని అభివృద్ధి పనులను విడతల వారీగా నెరవేర్చేలా పెమ్మసాని చంద్రశేఖర్ ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గుంటూరు ప్రజల తరుపున పెమ్మసాని చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆళ్ళ హరి అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ధరణి, బండారు రవీంద్ర, మెహబూబ్ భాష, మాదాసు శేఖర్, రాజశేఖర్, చింతకాయల సాయి, కోలా మల్లి, సుబ్బారావు, బాలకృష్ణ, ఇల్లా చిరంజీవి, ములక్కాయ్ శేషు, మస్తాన్ వలి, కాసులు,స్వామి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ నేపథ్యంలో హెూంమంత్రి అనిత వరుస సమీక్షలు.. కలెక్టర్లకు ఆదేశాలు



తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలోనే ఉంటూ జిల్లా కలెక్టర్లకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలిస్తున్నారు.దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం మరింత బలపడి పశ్చిమ వాయవ్య దిశగా పయనించే అవకాశం ఉండడంతో దక్షిణకోస్తా, రాయలసీమ తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఫోన్‌లు, సందేశాల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సమాచారంతో జిల్లాల యంత్రాంగాలను తగు విధంగా సంసిద్ధంగా ఉంచాలని హెూంమంత్రి పేర్కొన్నారు.సహాయక చర్యల నిమిత్తం ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, నంద్యాల, తిరుపతి, ప్రకాశం జిల్లాలలోని ప్రతి మండలంలో కమాండ్ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియాతో కలిసి తుపాను ప్రభావ పరిస్థితులను ఆమె ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్యాలయంలో తుపాను ప్రభావంపై డిజిటల్ విధానంలో పరిశీలించారు. మత్స్యకారులు, రైతులు, గొర్రెల కాపరులు తుపాను ప్రభావం ఉన్నంత వరకూ ఎక్కడికి బయటికి వెళ్లకూడదని హెూం మంత్రి కోరారు.

## చెన్నైని ముంచేసిన వర్షాలు.. బెంగళూరులోనూ కుంభవృష్టి



ఈశాన్య రుతుపవనాల ప్రభావం చెన్నై నుండి లోపలికి విస్తరించి ఉన్నందున, రాబోయే 48 గంటల్లో బెంగళూరు గణనీయమైన వర్షపాతాన్ని చవిచూసే అవకాశం ఉంది.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) నగరమంతటా తేలికపాటి నుండి మోస్తరు జల్లులు కురుస్తాయని అంచనా వేసింది.అక్టోబర్ 15-17 మధ్య కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ కాలంలో ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల సెల్సియస్ నుండి 25డిగ్రీల సెల్సియస్ వరకు ఉండవచ్చు. ఇందులో భాగంగా బెంగళూరు నగరపాలక వ్యవస్థ ముందస్తు చర్యలు చేపట్టింది.భారీ వర్షపాతం ఇప్పటికే నగరంపై ప్రభావం చూపింది. దీని వలన లోతట్టు ప్రాంతాలలో నీటి ఎద్దడి ఏర్పడింది. ముఖ్యంగా విమానాశ్రయానికి వెళ్లే హెబ్బల్ ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## మహారాష్ట్ర పోలింగ్ బుధవారమే ఎందుకు? ఈసీ ఏమన్నారంటే..!




మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న (బుధవారం) జరగనున్నాయి. ఈ మేరకు మంగళవారం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఒకే విడతలో ఓటింగ్ జరగనుంది.అయితే వారం మధ్యలో (బుధవారం) పోలింగ్ ఎందుకు పెట్టారని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సీఈసీ రాజీవ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నిర్వహించడానికి కారణముందని చెప్పారు. పట్టణ ఓటర్లను చైతన్య పరిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బుధవారం అయితే పట్టణ ఓటర్లు.. పోలింగ్ బూత్‌లకు వస్తారని తెలిపారు. అదే వీకెండ్ సమయంలో పెడితే.. వెనుకంజ వేస్తారని తెలిపారు. అందుకోసమే వారం మధ్యలో ఎంచుకున్నట్లు స్పష్టం చేశారు. వీకెండ్‌లో పోలింగ్ ఉంటే ఏం జరుగుతుందో మనందరికీ తెలుసు అన్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే మహారాష్ట్రలో పట్టణ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండడం విశేషం. అందుకే వారం మధ్యలో ఎన్నికల సంఘం ఎంచుకుంది.నవంబర్ 26తో మహారాష్ట్ర అసెంబ్లీ కాలపరిమితి ముగుస్తుండగా.. జార?ండ్‌లో 2025, జనవరి 5తో కాలపరిమితి ముగుస్తుంది. మహారాష్ట్రలో 288 స్థానాలు ఉండగా.. 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. జార?ండ్‌లో 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. 2.6 కోట్ల మంది ఓటర్లున్నారు. నవంబర్ 20న మహారాష్ట్ర, నవంబర్ 13, 20న జార?ండ్ పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న వెలువడనున్నాయి.

## బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీ అమలు దిశగా కూటమి సర్కారు అడుగులు!



బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీని అమలు దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ప్రక్రియపై కసరత్తు జరుగుతోంది. రేపు సెక్రటేరియేట్‌లో బీసీ మంత్రులు భేటీ కానున్నారు.రేపు మూడు గంటలకు 8 మంది బీసీ మంత్రులు భేటీ కానున్నారు. బీసీలకు మేలు కలిగేలా సీఎం చంద్రబాబు మరో నిర్ణయం తీసుకోనున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్లో భాగంగా బీసీ రక్షణ చట్టం రూపకల్పనపై ఎనిమిది మంది బీసీ మంత్రుల సమావేశం జరగనుందని ఆమె తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీల రక్షణకు చట్టం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని వెల్లడించారు. బీసీ డిక్లరేషన్ లోనూ మంత్రి నారా లోకేష్ కూడా హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సవిత స్పష్టం చేశారు.